


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 31-05-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 226 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# వ్యవస్థను ప్రక్షాళన చేస్తా

- ఆరుకోట్ల ఆంధ్రులకు హామీ ఇస్తున్నా..
- పింఛను దస్త్రంపై తొలి సంతకం చేస్తున్నా
- అవినీతిరహిత పాలన అందిస్తా..
- లంచం అడిగితే సీఎం ఆఫీసుకే ఫోన్ చేయండి
- యువతకు నాలుగు లక్షల ఉద్యోగాలు
- సీఎంగా జగన్ తొలి ప్రసంగం
- ముఖ్య అతిథులుగా కేసీఆర్, స్టాలిన్

విజయవాడ: నవ్యాంధ్రప్రదేశ్ రెండో ముఖ్యమంత్రిగా వై.ఎస్ జగన్ మోహన్‌రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభావేదికపై తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ ఆయనతో ప్రమాణం చేయించారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా జగన్ ప్రసంగించారు.

వైఎస్ జగన్ అను నేను మీ అందరికీ ఒకే మాట చెబుతున్నా.. నేను ఉన్నానని గట్టిగా చెబుతున్నా. ఆకాశమంతటి విజయాన్ని అందించిన మీ అందరికీ కృతజ్ఞతలు. పదేళ్లుగా నా రాజకీయ జీవితంలో 3,648 కి.మీ పాదయాత్ర చేశా. పాదయాత్రలో పేదలు పడిన కష్టాలు చూశా. నాకు ఆకాశమంతటి విజయాన్ని చేకూర్చిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ధన్యవాదాలు అని తెలిపారు.

### పింఛను దస్త్రంపై తొలి సంతకం..

ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగా నవరత్నాల్లోని ప్రతీ అంశాన్ని కులమత వర్గాలకు అతీతంగా ప్రతీ ఒక్కరికి అందేలా చూస్తామని పేర్కొన్నారు. అవ్వా, తాత, అక్కాచెల్లెళ్ల ఆశీస్సులు కోరుతూ ముఖ్యమంత్రిగా తన తొలి సంతకాన్ని వైఎస్సార్ పెన్షన్ ఫైల్‌పై చేశారు. వృద్ధాప్య పింఛను రూ.3వేలకు పెంచుతామని హామీ ఇచ్చాం. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు జూన్ నెల నుంచి రూ.2,250 ఫించను ఇస్తాం. వచ్చే ఏడాది రూ.2,500, ఆతర్వాత ఏడాది రూ.2750, ఆ తదుపరి రూ.3వేలకు పెంచుతాం. గత ప్రభుత్వం మాదిరి ప్రతీ కులానికి ఓ పేజీ పెట్టి మోసం చేసేందుకు ప్రయత్నించలేదు. అటువంటి మోసాలకు తావు లేకుండా రెండే రెండు పేజీల మేనిఫెస్టో తెచ్చాను. మన సీఎం మన కోసం ఏం చేస్తాడన్న సంగతి తరువాయి 7లో..



## రెండోసారి ప్రధానిగా
# మోదీ ప్రమాణస్వీకారం

- రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌చే ప్రమాణం
- అనంతరం కేబినెట్ మంత్రులతో..
- ముఖ్య అతిథులుగా బిమ్‌స్టిక్ దేశాధినేతలు
- హాజరైన పలువురు దేశ, విదేశీ ప్రముఖులు, కళాకారులు




దిల్లీ: దేశ ప్రధానిగా రెండోసారి నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్ ముందు బహిరంగ ప్రదేశంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద మోదీతో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాష్ట్రపతి కోవింద్.. మోదీకి అభినందనలు తెలిపారు. ఈ వేడుకకు బిమ్‌స్టిక్ దేశాధినేతలతో పాటు పలువురు దేశ, విదేశీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి తరువాయి 2లో..







## ప్రమాణ స్వీకారం వేళ..
# జగన్‌కు చంద్రబాబు లేఖ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు అభినందనలు తెలియ జేస్తూ లేఖ రాశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పేదల సంక్షే మమే లక్ష్యంగా కృషి చేయాలని చంద్రబాబు సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో బాధ్యతాయుత మైన ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సహకారాన్ని అందిస్తామని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జగన్‌కు తెలుగుదేశం పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.

# జగన్ చరిత్రలో నిలిచిపోవాలి

విజయవాడః రెండు తెలుగు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటూ అద్భుత మైన ఫలితాలు రాబట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణస్వీకారం చేసిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అభినందనలు తెలుపుతూ కేసీఆర్ ప్రసంగించారు. వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని తెలుగు ప్రజల జీవన గమనంలో ఉజ్వల ఘట్టమని వర్ణించారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు ప్రేమాభిమానాలు, పరస్పర సహకారంతో ముందుకు సాగడానికి ఈ ఘట్టం బీజం వేస్తుందని బలంగా విశ్వసిస్తున్నానని అన్నారు.



### ఖడ్గచాలనం కాదు.. కరచాలనం కావాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నవ యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి తన పక్షాన, తెలంగాణ ప్రభుత్వం, ప్రజల తరపున తరువాయి 2లో..

# నేడు ప్రతిపక్షాల భేటీ



దిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో ఘోరపరాజయం పాలైన ప్రతిపక్ష పార్టీలన్నీ తదుపరి కార్యాచరణపై దృష్టి సారించాయి. ఈ మేరకు మే 31న పార్టీలన్నీ పార్లమెంటు హాలులో సమావేశం కానున్నాయి. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీ నేతృత్వం వహించనుంది. ఇప్పటికే ఆయా పార్టీలు అంతర్గత సమావేశాలు నిర్వహించి ఓటమికి గల కారణాలను విశ్లేషించుకున్నాయి. ఓటమిపై ఈసారి ఉమ్మడిగా చర్చించనున్నారు. ఫలితాలు వెలువడిన తర్వాత ప్రతిపక్షాలు భేటీ కావడం ఇదే తొలిసారి. ఎన్నికల్లో ఈవీఎం తరువాయి 2లో..






# వేధింపులు సమంజసం కాదు



విశాఖ సిటీ: ఆర్టీసీ కాంప్లెక్స్, ద్వారక బస్ స్టేషన్ లో సుధా హోటల్ కు 2020 సంవత్సరం వరకు స్టే ఆర్డర్ ఉన్నా, ఆర్టీసీ యాజమాన్యం తమపై వేధింపులకు దిగడం సమంజసం కాదని, తమ హోటల్కు వాటర్ కరెంటు కట్ చేసి తమను ఇబ్బంది పెడుతున్నారంటూ హోటల్ ప్రతినిధి నాయుడు వాపోయారు. ఆర్టీసీ యాజమాన్యానికి తాము వ్యతిరేకం కాదని వారు చెప్పినట్లు నడుచుకుంటున్నామని అయితే హోటల్ కొనసాగించేందుకు కోర్టు ఉత్తర్వులు ఉన్నాసరే తమను ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆరోపించారు.

తమ హోటలో అన్ని సక్రమంగానే చట్టపరంగా నడుపుతున్నామని ఎవరికి ఏ విధమైన ఇబ్బందు లకు గురి చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు కలుగజేసుకొని తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

### జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్బంగా

# పూడిమడకలో సంబరాలు



అచ్యుతాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా గురవారం పూడిమడకలో ప్రజల సమక్షంలో వైసిపి నాయుకులు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా వైసిపి నాయుకులు వాసుపల్లి శ్రీనివాసురావు మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టడంతో మత్స్య కారులతో పాటు అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో వైసిపి నాయుకులు చేపల వెంకటరమణ , చోడిపల్లి అప్పారావు ,మేరుగు అప్పలనాయుడు ,సూరాడ ధనరాజు ,ఎరిపల్లి కాసుబాబు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు .

*వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నగరంలో పార్టీ అధినేత జగన్ మోహనరెడ్డి గారి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకుని పాలాభిషేకం నిర్వహించారు. జగన్ గారి సారధ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని , రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యమని పార్టీ రాష్ట్ర కార్యదర్శి లు ఆళ్ల శివ గణేష్ , మాసిపోగు రాజు, కనకల ఈశ్వర్ లు అన్నారు . సి ఎం నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినదించారు.*



# జిల్లాస్థాయి పోటీల విజేతలకు బహుమతి ప్రదానం



విజయనగరం : హనుమజ్జయంతి సందర్భంగా రామనా రాయణం ఆధ్వర్యంలో విజ్ఞాన భారతి పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి హనుమాన్ చాలీసా పోటీలలో విజేతలగా నిలిచిన వారికి రామనారాయణం ప్రాంగణం పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు బహుమతులను అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రాంశ సంభూతుడు, కార్యదీక్షకు ప్రతీక పవనసుతుడు, భక్త సులభుడు అయిన హనుమంతుడు శత యోజన విస్తారమైన సముద్రాన్ని దాటి లంకలో గల సీతమ్మ తల్లిని చేరిన ధీశాలి అని, ఔషధీ సమేతంగా ద్రోణాచలాన్ని తీసుకువచ్చి లక్ష్మణుని ప్రాణాలు కాపాడిన ధైర్యశాలి అని, రామభక్తికి మారు పేరుగా నిలిచిన హనుమంతుడు ప్రశాంతమైన జీవితాన్ని అందరికీ ప్రసాదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాసరాజు, ఎం వి రమణ తదితరులు పాల్గొన్నారు.



***వై.యస్.జగన్మోహన్ రెడ్డి నవ్యాంధ్ర ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న శుభసందర్భంగా కంచరపాలెం అశోక్ నగర్ వద్ద చలివేంద్రం లో మజ్జిక పంపిణీ కార్యక్రమం యస్.ఎ. స్వామి, ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగింది.***

### మొదటి పేజీ తరువాయి

## రెండోసారి ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం

వెంకయ్యనాయుడు, భాజపా అగ్రనేతలు ఎల్కే అడ్వాణీ, మురళీ మనోహర్ జోషి, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్, కర్ణాటక, మహారాష్ట్ర, దిల్లీ, యూపీ, తమిళనాడు ముఖ్యమంత్రులు కుమారస్వామి, దేవేంద్ర ఫడణవీస్, అరవింద్ కేజ్రీవాల్, యోగి ఆదిత్య నాథ్, పళనిస్వామి, ప్రముఖ సినీ నటుడు రజనీ కాంత్ దంపతులతో పాటు పారిశ్రామిక దిగ్గజాలు ముకేశ్ అంబానీ దంపతులు,

రతన్‌టాటా తదితరులు హాజరయ్యారు. మోదీతో ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం కేబినెట్ మంత్రులతో రాష్ట్రపతి ప్రమాణస్వీకారం చేయిస్తున్నారు.

## జగన్ చరిత్రలో నిలిచిపోవాలి


హృదయపూర్వక అభినందనలు, ఆశీస్సులు అంటూ ప్రసంగాన్ని కేసీఆర్ ప్రసంగాన్ని ప్రారంభించారు. జగన్ వయసు చిన్నది, బాధ్యత పెద్దదని వ్యాఖ్యానించారు. ఈ బాధ్యతను అద్భుతంగా నిర్వహించగల అభినివేశం, శక్తి, సామర్థ్యం ఉందని గత 9 ఏళ్లుగా జగన్ నిరూపించారని అన్నారు. తండ్రి నుంచి వచ్చిన వారసత్వంతో ముఖ్యమంత్రి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించగలరని ఆకాంక్షించారు. వైఎస్ జగన్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు, ప్రభుత్వాలు చేయాల్సింది ఖడ్గచాలనం కాదు.. కరచాలనం అని పేర్కొన్నారు. ఒకరి అవసరాలకు మరొకరు ఆత్మీయత, అనురాగంతో పరస్పరం సహకరించుకుంటూ అద్భుతమైన ఫలితాలు రాబట్టాలన్నారు.

## నేడు ప్రతిపక్షాల భేటీ

ఓట్లకు వీవీప్యాట్ స్లిప్పులకు మధ్య వ్యత్యాసం వచ్చిందన్న ఆరోపణలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. అలాగే జూన్ 6న పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్నాయన్న వార్తల నేపథ్యంలో సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రధాని మోదీ రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్న మరుసటి రోజే ఈ భేటీ జరగనుండడం చర్చనీయాంశంగా మారింది. అలాగే జూన్ 1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశం కానుంది. ఈ కార్యక్రమంలో లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేతను ఎన్నుకోనున్నారు. అలాగే తదుపరి కార్యాచరణపై చర్చించనున్నారు. రాహుల్ రాజీనామా అనంతరం జరగనున్న తొలి సమావేశం ఇదే కావడంతో దీనికి ప్రాధాన్యం సంతరించుకుంది.

# కేబినెట్ మంత్రులు (మోదీతో కలిపి 25మంది)





1. రాజ్‌నాథ్‌సింగ్ (ఉత్తర్‌ప్రదేశ్)
2. అమిత్ షా (గుజరాత్)
3. నితిన్ జైరాం గడ్కరీ (మహారాష్ట్ర)
4. డీవీ సదానంద గౌడ (కర్ణాటక)
5. నిర్మలా సీతారామన్ (తమిళనాడు)
6. రాంవిలాస్ పాసవాన్ (బిహార్)
7. నరేంద్ర సింగ్ తోమర్ ( మధ్యప్రదేశ్)
8. రవిశంకర్ ప్రసాద్ (బిహార్)
9. హర్‌సిమ్రత్‌కౌర్ బాదల్ (శిరోమణి అకాలీదళ్ ఎంపీ- పంజాబ్)
10. థావర్ చంద్‌గహ్లోత్ (మధ్యప్రదేశ్)
11. ఎస్.జయశంకర్ (తమిళనాడు)
12. రమేశ్ పోఖ్రియాల్ (ఉత్తరాఖండ్)
13. అర్జున్ ముండా (ఝార్ఖండ్)
14. స్మృతి జుబిన్ ఇరానీ (దిల్లీ)
15. హర్షవర్ధన్ (దిల్లీ)
16. ప్రకాశ్ జావదేకర్ (మహారాష్ట్ర)
17. పీయూష్ గోయల్ (మహారాష్ట్ర- ముంబయి)
18. ధర్మేంద్ర ప్రధాన్ ( ఒడిశా)
19. ముక్తార్ అబ్బాస్ నఖ్వీ (ఉత్తర్‌ప్రదేశ్)
20. ప్రహ్లాద్ జోషి (కర్ణాటక)
21. మహేంద్రనాథ్ పాండే (ఉత్తర్‌ప్రదేశ్ - వారణాసి)
22. అరవింద్ సావంత్ (మహారాష్ట్ర - ముంబయి)
23. గిరిరాజ్ సింగ్ (బిహార్)
24. గజేంద్రసింగ్ షెకావత్ (రాజస్థాన్)

స్వతంత్ర హోదా (9 మంది)

25. సంతోష్ గాంగ్వర్ ( ఉత్తర్‌ప్రదేశ్)
26. రావ్ ఇంద్రజిత్ సింగ్ (హరియాణా)
27. శ్రీపాద్ యశోనాయక్ (గోవా)
28. జితేంద్ర సింగ్ (జమ్ము కశ్మీర్)
29. కిరణ్ రిజిజు (అరుణాచల్ ప్రదేశ్)
30. ప్రహ్లాద్ పటేల్ (మధ్యప్రదేశ్)
31. రాజ్‌కుమార్ సింగ్ (బిహార్)
32. హర్‌దీప్‌సింగ్ పూరీ (పంజాబ్)
33. మనసుఖ్ మాండవీయ (గుజరాత్)

కేంద్ర సహాయ మంత్రులు (24 మంది)

34. ఫగ్గన్‌సింగ్ కులస్తే (మధ్యప్రదేశ్)
35. అశ్వినీకుమార్ చౌబే (బిహార్)
36. అర్జున్‌రామ్ మేఘ్వాల్ (రాజస్థాన్)
37. వీకే సింగ్ (పంజాబ్)
38. కృషన్‌పాల్ గుర్జార్ (హరియాణా)
39. రావ్‌సాహెబ్ ధాన్వే (మహారాష్ట్ర)
40. జి.కిషన్ రెడ్డి (తెలంగాణ)
41. పురుషోత్తం రూపాలా (గుజరాత్)
42. రాందాస్ అథవాలే (మహారాష్ట్ర)
43. సాధ్వి నిరంజన్ జ్యోతి (ఉత్తర్‌ప్రదేశ్)
44. బాబుల్ సుప్రియో (పశ్చిమ బెంగాల్)
45. సంజీవ్ బాల్యన్ (ఉత్తర్‌ప్రదేశ్)
46. సంజయ్ శామ్‌రావ్ (మహారాష్ట్ర)
47. అనురాగ్ ఠాకూర్ (హిమాచల్ ప్రదేశ్)
48. అంగడి సురేష్ చిన్నబసప్ప (కర్ణాటక)
49. నిత్యానంద్ రాయ్ (బిహార్)
50. రతన్‌లాల్ కటారియా (హరియాణా)
51. వి. మురళీధరన్ (కేరళ)
52. రేణుకా సింగ్ సరుతా (ఛత్తీస్‌గఢ్)
53. సోం ప్రకాశ్ (పంజాబ్)
54. రామేశ్వర్ తెలీ (అసోం)
55. ప్రతాప్‌చంద్ర సరంగి (ఒడిశా)
56. కైలాస్ చౌదరి (రాజస్థాన్)
57. దేవశ్రీ చౌదరి (పశ్చిమ బెంగాల్)

# ఖంగుతినకండి..ఇదోకార్పొరేషనండి



విజయనగరం: మనవోళ్ళు ఒట్టి వెధవాయలోయ్ ...అన్నాడు గిరిశం...అదీ ఎక్కడో కాదు బహుశా విజయనగరాన్ని చూసి..అని ఉంటాడు. ఎందుకంటే అంతా చెత్తా మయమని నాటి నుంచి నేటిదాకా ఆ వాక్యం సాక్ష్యం పలుకుతోంది. ఎదో శుద్ధిసేవ...క్లీన్ అండ్ క్లీన్...జన్మభూమి...పచ్చదనం పరిశుభ్రత అంటారు. ఇక ఎన్నాళ్ళీ చెత్తపనులు అని బోర్డులని కూడా పెడతారు. కానీ,చేసే ప్రతిపనిలో చిత్తశుద్ధి లేకుంటే చెత్త గాక మరేంటి? ఉంటుంది. జిల్లా కలెక్టర్ జవహర్‌లాల్ తన హయాంలో పెద్దచెరువుని శుద్ధిసేవ పేరుతో ముందుతరాలకు సుందరపర్యటక కేంద్రంగా మారుద్దామని కంకణం కట్టుకుంటే...మరి మనవాళ్ళేమో దానికి భిన్నంగా కట్టుకున్న కంకణాన్ని ఆ ప్రక్కన పడేసి ఆ చెత్తను కాస్త రోడ్డు మీద వేసి కలక్టర్ వారి సంకల్పాన్ని పరోక్షంగా వెక్కిరిస్తున్నారు. ఇక ప్రతి కాలువ కూడా ఒక పందుల గుంపుకు కాపురాల స్థావరంగా మారింది. పందుల స్వైరవిహారానికి పిల్లలు..పెద్దలు, వాహనచోదకులు కూఆ నిత్యం బాధితులౌతూనే ఉన్నారు. పురపాలక సంఘం కార్పరేషన్ స్థానానికి ఎదిగినా ..ఈ పరేషాన్ తప్పటం లేదని పలువురు వాపోతున్నారు. రెండుమూడురోజులకు ఒకసారి కొళాయి రావటం వల్ల కనీసం కాలువల్లోపూడికతీత అక్కడే పడి ఉండటంతో రోగాలకు స్వయాన పురపాలక పెద్దలే ఆహ్వానం పలుకుతున్నారు. ఇక బిఎస్ఎన్ఎల్, సిటీ కేబుల్‌వర్క్ ఎక్కడకక్కడ వేలాడటం వల్ల ఇటీవల వాటిని తగిలి కాంప్లెక్స రోడ్డులో ఒకరు చనిపోయాడు. దానికి అక్కడ ట్రాఫిక్ పోలీసులే అప్పటి ప్రత్యక్ష సాక్షులు. అసలు మాకు ఫాగింగ్‌లు...స్ప్రేయింగులు..ఇలాంటి పదాలకు అర్థం తెలీదని ప్రజలు వాపోతున్నారు.



# గ్రామీణంలో నీటి సమస్యలేదు: ఎస్.ఇ. గాయత్రి స్పష్టీకరణ

విజయనగరం : మంచినీటి పథకాల సమస్యలు గ్రామీణప్రాంతాల్లో పరిష్కరించటం జరుగుతున్నాదని గ్రామీణ నీటి సరఫర సూపరింటెండెంట్ టి.గాయత్రిదేవి తెలిపారు. ఈ మేరకు ఆమె పలుగ్రామాల్లో ఉన్న సమస్యలు చేపట్టిన పథకాలు వివరించారు. పార్వతీపురం డొంకశీల పంచాయితీలో గెంజిగెడ్డలో 82 మంది ఉన్నారని ఒక బోరుబావి, ఒక సోలార్ పథకం ఉందన్నారు. బలిజిపేటలో తుమరాడ గ్రామంలో 2వేల 072 మంది జనాభా ఉన్నారని 100కి.లి సామర్థ్యం గల పిబడ్ల్యుఎస్ పథకం 19 బోరుబావులున్నాయన్నారు. ఇంకా బిసికాలనీలో తాగునీటికి 2 లక్షల అంచనాతో విస్తరణ పనులు చేస్తామన్నారు. సాలూరులో నార్లవలసలో ఉన్న బొడ్డవలస గ్రామంలో 40 మందికి చిన్నతరహా రక్షిత నీటిపథకం ఓపెన్ వెల్ ఉందనితెలిపారు. మూలవలసలో 28 మంది ఉన్నారని అక్కడ కూడాచిన్నతరహా రక్షిత నీటిపథకం ఉందని లోఓల్టేజ్ వల్ల సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. సాలూరు శిఖరాగ్ర గ్రామాల్లో 40 ఎస్త్రఎతీయంతీ చిన్నతరహా రక్షిత నీటిపథకం ఉందని అన్నారు.

ఇక సంపంగిపాడులో గడివలపలో 76 మందికి చిన్నతరహా రక్షిత నీటిపథకం,సంపంగిపాడులో 234మందకి ఒక గ్రావిటి పథకం ఉందన్నారు. నార్లవలసలో 90 మందికి చిన్నతరహా రక్షిత పథకంనీటిపథకం ఒక గ్రావిటీ, ఒక బోరుబావి, దిగువరూడి గ్రామంలో 78 మందికి ఒక గ్రావిటీ, బోరుబావి,కాగుపూడిలో 139 మందికి ఓపెన్‌వెల్, ఒక గ్రావిటీ, చీకుపాడులో 15 మందికి ఒక గ్రావిటీ,సోలార గ్రామంలో 79 మందికి ఒక గ్రావిటీ ఉందని తెలిపారు. ఇక లోచర్లలో 3,663 మందికి 13 బోరుబావులు 90కేఎల్ మరియు 40 కెఎల్ పిడబ్లుడి పదకం ఉందన్నారు.

ఎం.ఆర్.అగ్రహారంలో 1163 మంది జనాభకు,నందిగాంలో 2,350 మందికి జనాభాకు గంగన్నపాడులో 1675 మందికి,జన్నివలసలో 757 మందికి, వెలగవలసలో 1919 మందికి, కునయావలసలో 2289 మందికి అంట్లవార గ్రామంలో 603 మందికి, లింగాపురంలో 581 మందకి రాజయ్యపేటలో 603 మందికి రంగప్పవలసలో 738మందికి, ,రామన్నాగ్రహారంలో 257 మందికి ,చిన్నయ్యపేట, ఇలా అన్న గ్రామాల్లో జనాభాకు తగ్గ విధంగా స్టేటస్ ఎఫ్.సి, బోరుబావులు,సిపిడబ్ల్యుఎస్ పథకాలు తగినవిధంగా ఉన్నాయని తెలిపారు. నాగావళి పరివాహిక ప్రాంతాల్లో ఎడమకాలువ పరిసరాల్లో తోటపల్లి, సంతోషపురం, ఖగ్గవలస, సుంకి, పిట్టల మెట్ట,నాగూరు,చిలకాం,మరుపెంట,ఆంబన్నవలససీమలవలస లలో 7 మంచినీటి రక్షిత పథకాలు బోరుబావులు ఉన్నాయని ఎక్కడా త్రాగునీటి సమస్య లేదని ఆమె స్పష్టం చేశారు.

# రైతులా తలపాగా ధరించి.. కిషన్ ప్రమాణం



న్యూఢిల్లీ : కేంద్రమంత్రిగా సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తలపాగా చుట్టుకొని రైతు వేషధారణలో కిషన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ నుంచి నలుగురు అభ్యర్థులు ఎంపీగా ఎన్నికైనా సరే, అత్యంత సీనియర్ అయిన కిషన్ రెడ్డిని మోదీ తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఈరోజు మధ్యాహ్నం బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా నుంచి ఫోన్ కాల్ రావడంతో కిషన్ రెడ్డి హుటాహుటిన ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. అయితే కేంద్రహోం శాఖా సహాయమంత్రి పదవి కిషన్ రెడ్డికి దొరుకుతుందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

అంబర్‌పేట్ ప్రజల తలలో నాలుకలా....

2003 నుంచి 2005 వరకు బీజేపీ అధికార ప్రతినిధిగా పనిచేశారు. 2004 లో హిమాయత్ నగర్ శాసనసభా స్థానం నుంచి తొలిసారిగా పోటీ చేసి గెలుపొందారు. నియోజక వర్గాలు మారడంతో హిమాయత్ నగర్ అంబర్‌పేట్‌లోకి వచ్చింది. 2009, 2014 లో వరుసగా గెలుపొంది ఎమ్మెల్యేగా గెలుపొంది అంబర్‌పేట్ ప్రజల్లో తలలో నాలుకగా మారారు. అంతేకాకుండా 2010 నుంచి 2014 వరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు.

**ఒక్కో మెట్టూ ఎక్కుతూ....**

బీజేపీతో కిషన్ రెడ్డికి విద్యార్థి దశ నుంచే బంధం అల్లుకుపోయింది. 1960 లో రంగారెడ్డి జిల్లాలో ఓ మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించారు. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చారని స్వయంగా ఆయనే చెప్పుకుంటారు. 1977 లో రాజకీయ రంగ ప్రవేశం చేసి, 1980 లో బీజేపీ పూర్తికాలపు కార్యకర్తగా మారిపోయారు. ఆ తర్వాత 1980 నుంచి 81 వరకు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కమిటీ కన్వీనర్‌గా, 1982 నుంచి 83 వరకు బీజేవైఎం కోశాధికారిగా పనిచేశారు.

1986 నుంచి 90 వరకు ఉమ్మడి రాష్ట్రానికి బీజేవైఎం అధ్యక్షునిగా పనిచేశారు. 1990 నుంచి 92 వరకు బీజేవైఎం అఖిల భారత కార్యదర్శిగా కొనసాగారు. 1992 నుంచి 94 వరకు జాతీయ ఉపాధ్యక్షునిగా, 1994 నుంచి 2001 వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఆ తరువాత 2002 లో భారతీయ జనతా యువమోర్చా జాతీయ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సమయమే కిషన్‌రెడ్డి రాజకీయ ప్రస్థానంలో కీలక మలుపుగా చెప్పు కోవచ్చు. బీజేపీ అగ్రనేతలైన అటల్ బిహారీ వాజ్‌పాయ్, అడ్వాణీ లాంటి నేతలతో పాటు ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీతో పరిచయం కూడా ఈయనకు కలిగింది.

# జగన్ ప్రమాణ స్వీకారంపై సంబరాలు



నాతవరం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం సంబరాలు నిర్వహించుకున్నారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కళ నేటితో తీరిందన్నారు. జగన్ ముఖ్యమంత్రి అవడం వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాయకులు పైల పోతురాజు, షేక్ రజాక్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగంలో శిక్షణ

నర్సీపట్నంః నేషనల్ ఆకాడమీ కనస్ట్రక్షన్(నేక్) సంస్థ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, డిప్లమా, ఐటిఐ అభ్యర్థులకు ఎలక్ట్రానిక్ టోటల్ స్టేషన్‌లో మూడు వారాల పాటు నిర్మాణ రంగంలో శిక్షణ ఇవ్వనున్నట్లు నేక్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌విఎస్-ఎస్.రవికుమార్ తెలిపారు. ఈ శిక్షణకు మహిళా అభ్యర్థులు కూడా పాల్గనవచ్చునన్నారు. నిర్మాణ రంగంలో అనుభవనం కలిగిన ఆరు కూడా ఈ శిక్షణకు హాజరవచ్చునన్నారు. విశాఖ మహారాణిపేట నాక్ కేంద్రంలో శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం దృవపత్రాలు అందజేస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 6460753414లో సంప్రదించాలని ఆయన కోరారు.

# ఘనంగా విజయదుర్గాలమ్మ అనుపు మహోత్సవం



విశాఖ సిటీ : అల్లిపురం జండా చెట్టు వీధిలోని వెలసియున్న విజయ దుర్గ అమ్మవారి మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఏటా అమ్మవారి ఉత్సవాలను దిగ్విజయంగా ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాల్లో భాగంగా భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అమ్మవారికి అభిషేకాలు, పూజలు నిర్వహించి భక్తులందరి ప్రశంసలు ఆలయ కమిటీ ప్రతినిధులు పొందారు . ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారికి వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# నేటితో ముగియనున్న ఆసెట్ ప్రత్యేక విభాగాల కౌన్సెలింగ్

- జూన్ 2 నుంచి 7వరకు జనరల్ విభాగాల కౌన్సెలింగ్
- ప్రవేశాల సంచాలకులు ఆచార్య నిమ్మ వెంకట రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఏ.యూ. పీజీ కోర్సుల్లో, విజయనగరం గురజాడ అప్పారావు వర్సిటీలో పీజీ కోర్సులో, ఏయూ సమీకృత ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన ఆసెట్, ఆఈట్ ప్రవేశ పరీక్షల ప్రత్యేక విభాగాల కౌన్సెలింగ్ రెండో రోజు కొనసాగింది. గురువారం క్రీడా విభాగం, దివ్యాంగులు విభాగాలకు సర్టిఫికేట్ల పరిశీలన జరిపారు. క్రీడా విభాగంలో 451 మంది దరఖాస్తు చేయగా 92 మంది, దివ్యాంగుల విభాగంలో 170 మంది దరఖాస్తు చేయగా 58 మది హాజరయ్యారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంలో సర్టిఫికేట్ల పరిశీలన వేగంగా జరిగింది.

సర్టిఫికేట్ల పరిశీలన జరుగుతున్న విధానాన్ని వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం. ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్‌ను పరిశీలించారు. విద్యార్థులకు కౌన్సెలింగ్ కేంద్రంలో కల్పించిన వసతులు, కౌన్సెలింగ్ జరుగుతున్న విధానం సంచాలకులు ఆచార్య నిమ్మ వెంకట రావును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా టెంట్‌లను ఏర్పాటు చేశారు. త్రాగునీటి సదుపాయాన్ని అందుబాటులో ఉంచారు.

నేటి కౌన్సెలింగ్ వివరాలు...

శుక్రవారం జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) విభాగాలకు సర్టిఫికేట్ల పరిశీలన జరుపుతారు. ఈ విభాగంలో 1605 మంది దరఖాస్తు చేసుకున్నారు.

జూన్ 2 నుంచి జనరల్ విభాగాలకు....

జూన్ 2వ తేదీ నుంచి జనరల్ విభాగాల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, విజయవాడల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కేంద్రాలకు వెళ్లి విద్యార్థులు తమ సర్టిఫికేట్ల పరిశీలన జరుపుకోవాలి. అనంతరం జూన్ 3 నుంచి 8వ తేదీ వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. తొలి దశ సీట్లను జూన్ 11వ తేదీన వెల్లడిస్తారు. తొలి దశలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు జూన్ 11నుంచి 13వ తేదీలోగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది.

# పొగాకు సేవనం - సమాజ పతనం

## వి.జె.ఎఫ్.లో ప్రపంచ పొగాకు విముక్తి దినోత్సవ వేడుకలు

### ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అవగాహనా శిబిరం



విశాఖపట్నం : మానవ సమాజంలో పొగాకు, మత్తుపానీయాలు నేడు నైతిక పతానానికి మూలకారణాలుగా నిలుస్తున్నాయని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి.కె. రామేశ్వరి అన్నారు. గురువారం డాబాగార్డెన్స్ వి.జె.ఎఫ్. ప్రెస్‌క్లబ్‌లో ప్రపంచ పొగాకు, మత్తుపానీయాల విముక్తి దినోత్సవం సందర్భంగా అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరి మాట్లాడుతూ మత్తుపదార్థాల వ్యసనాలను ధృడసంకల్పం అనే ఏకాగ్రతతోనే నివారించడానికి వీలుపడుతుందన్నారు. పొగాకును ఏ రూపంలో సేవించనప్పటికీ అది మానవ మనుగడకు ప్రమాదకరంగా మారుతుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైనా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పొగాకు, మత్తుపదార్థాలు విడనాడి జీవితాలను ఆనందమయం మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సదస్సులో హాజరైన గుండెజబ్బుల నిపుణులు డాక్టర్ సత్యశ్రీ, మైండ్ పవర్ క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ ఎం.ఎస్. రావులు మాట్లాడుతూ సిగరెట్, మత్తు పదార్థాలు సేవించే వారి ప్రభావంతో ఆరోగ్యం, ఆర్థికపరంగా నానా అవస్థలు పడతారన్నారు.

మా సంస్కృతి కళా సంస్కృతి చైర్మన్ లక్ష్మీ భార్గవ్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. ఈ అవగాహన సదస్సు నిర్వహించిన బ్రహ్మకుమారీస్‌ను లక్ష్మీభార్గవ్ అభినందించారు. ఈ సందర్భంగా పొగాకు, మత్తు పానీయల వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ ప్రత్యేక బ్యానర్‌ను ప్రదర్శించారు.

# మంచినీళ్లింపించండి మహాప్రభో!



అనంతగిరి : మండలం లోని కాశీపట్నం పంచాయతీ పరిధిలో గల మండ పర్తి, పందిరి మామిడి వలస ,లంజలగుం డం , కొత్తూరు పంచాయితీ పరిధిలోగల గంగవరం చింత పుట్ట, గరుగుబిల్లి ,పంచాయతీ ,లో గల సింగవరం, చినపూతిక వలస,పందిరివలస, మొదలగు పంచాయతీలకు చెందిన గ్రామాలలో మంచి నీరు సమస్య అ ధికంగా ఉన్నది కావున గ్రామాలకు కు త్రాగునీరు సమస్య వెంటనే పరిష్కరించాలని కాశీపట్నం మెయిన్ రోడ్ లో. పై గ్రామాల ప్రజలందరితో సీపీమ్ పార్టీ ఆద్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కాశీపట్నం ఏరియా నాయకులు ఎ సింగులు మాట్లాడుతూ పైన తెలిపిన పంచాయతీలలో పలు గ్రామాలకు ప్రభుత్వంకోట్ల రూపాయలు ఖర్చుచేసి చేతి బోర్లు పైపులైన్లు కొళాయిలు వేసినను నీరు రాక నిరుపయోగంగా ఉండడం వలన పై గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు

వానలు కురవక భూగర్భ జలాలు అడుగింట డంతో బోరు బావులు ఎండిపోవడం జరిగిందని కనుక ప్రభుత్వము వెంటనే స్పందించి పై గ్రామాల ప్రజలకు త్రాగు నీరు సమస్యను పరిష్కరించి గ్రామస్తులకు త్రాగునీరు ఇవ్వాలని ఆయన కోరారు

ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి లక్ష్మణ రావు, మజ్జి రాంబాబు, బి వెంకటమ్మ, గేమ్మెల లక్ష్మి ఇతర మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

రోలుగుంట : మండలంలోని కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు జారీ చేసేందుకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ జాన్సర్ తెలిపారు. గురువారం వి.శరభవరం, పెదపేట, అర్ల, లోసింగి, చింతలపూడి, కొరుప్రోలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వచ్చే నెల 7వ తేదీ వరకు 21 పంచాయతీల్లోను సభలు నిర్వహించి కౌలు రైతులను గుర్తిస్తామన్నారు. రుణ అర్హత కార్డు ద్వారా పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇన్‌పుట్ రాయితీ, సూక్ష్మ పోషకాలు, ఇన్స్యూరెన్స్ వంటి లబ్ధి కలుగుతుందన్నారు. షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించి రోజు వారీ నివేదికలను కలెక్టర్‌కు పంపిస్తామని చెప్పారు. కౌలు రైతులు ప్రభుత్వం నుంచి లబ్ధిపొందాలన్నా రాయితీపై వ్యవసాయ పరికరాలు పొందాలన్నా బ్యాంకు రుణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నా రుణ అర్హత కార్డులు అవసరమన్నారు. వీటి ద్వారా ప్రభుత్వం నేరుగా కౌలు రైతులకు అందించేందుకు ప్రణాళికలు తయారు చేసిందన్నారు. భూయాజమానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పంటల బీమా, ఎరువులు, విత్తనాలు, రాయితీలు అందించేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే పంట రుణం అందించేందుకు భూయాజమాని పట్టాదారు పాసు పుస్తకంతో పని లేకుండా రుణ అర్హత కార్డు, ఆధార్ కార్డు ఉంటే బయోమెట్రిక్ ద్వారా కావల్సిన ఎరువులు రాయితీపై పొందవచ్చునన్నారు. ప్రతీ కౌలు రైతుకు రుణ అర్హత కార్డు అవసరమన్నారు. ఈ నెల 31న రోలుగుంట, బిబి.పట్నం, ఎంకె.పట్నం, కొండపాలెం, 1న వడ్డిప, బిజిపేట, రత్నంపేట, గంగవరం, జగ్గంపేట గ్రామాల్లో సభలు జరుగుతాయన్నారు. 3న గుండుబాడు, పనసలపాడు, కొమరవోలు, 4న నిండుగొండ, కొవ్వూరు, వెదుళ్లవలస, బుచ్చెంపేట, 6న గుర్రంపేట, వైబి.పట్నం, రాజన్నపేట, జేపి.అగ్రహారం, 7న కుసర్లపూడి, కొంతలం, అడ్డసరం, కంచుగుమ్మల గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పురుషోత్తపురం పాఠశాలకు ప్రతిభ పురస్కారం

యలమంచిలి రూరల్ : పురుషోత్తపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విశాఖపట్నంలో గవర ప్రపంచ చారిటబుల్ ట్రస్టు వారు ప్రతిభ పురస్కారం అందించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన జిల్లాలోని పాఠశాలలకు ట్రస్టు సభ్యులు ఎవి.రమణ, సిబిఐ మాజీ జేడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఈ అవార్డులు అందించారు. యలమంచిలి మండలంలో పురుషోత్తపురం పాఠశాల నుంచి ఈ ఏడాది పదో తరగతి పరీక్షకు 62 మంది విద్యార్థులు హాజరవ్వగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. గ్రామ పెద్దలు, విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు సర్వేశ్వరరావు, ఉపాధ్యాయులు వీసం ప్రసాద్, మల్లిపాటి రమణ తదితరులు అభినందనలు తెలిపారు.

# దళితుల సామాజిక న్యాయం కోసం పోరాడతాం



డాబా గార్డెన్స్: స్వాతంత్రం వచ్చి ఎన్నో ఏళ్లు గడిచినా ఇప్పటికీ దళితులకు సరైన సామాజిక న్యాయం జరగడం లేదని దళిత బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు చింతాడ సూర్యం పేర్కొన్నారు. గురువారం అంబేద్కర్ భవన్లో నిర్వహించిన దళిత బహుజన సేన లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దళితులకు బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే మంజూరు చేయాలన్నారు.

దళితుల సమస్యలపై ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు సరైన లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. నిరుద్యోగులకు చిన్న చూపు చూడడం తగదన్నారు. దళితులపై అరాచకాలు, దాడులు సహించరానిది అన్నారు.

తప్పనిసరిగా రిజర్వేషన్ విధానం ఉండాలన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా తాము నడుచుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సూర్యారావు జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు బొడ్డు కళ్యాణ రావు, దళిత బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాన్ విక్టర్, కే. వెంకటరావు, జై భీమ్ సంస్థ ప్రకాష్, ఎమ్మార్పీఎస్ నాయకుడు చంగల చిన్నారావు, పాడుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం సైన్స్ కోర్సుల అడ్మిషన్లు ప్రారంభం





సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సుల అడ్మిషన్లు గురువారం ప్రారంభం అయ్యాయి.ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు ప్రవేశ పత్రాలును అందజేశారు. గీతం సైన్స్ అడ్మిషన్ టెస్ట్ (జిశాట్-2019) లో వచ్చిన ర్యాంకు అధారంగా ఈ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తెలిపారు.

ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ,బిఎస్సీలో బయోకెమిస్ట్రి, మైక్రో బయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్,బయోటెక్నాలజీ,ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నామని, అలాగే ఎంపిసి విద్యార్థులకు మేథ్స్,పిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు.డిగ్రీ పూర్తి చేసిన వారికి ఎమ్మెస్సీలో అప్లైడ్ మేథ్స్, ఫిజిక్స్, డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్ సైన్స్, కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, బయోకెమిస్ట్రి, మైక్రో బయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్,బయోటెక్నాలజీ,ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కోర్సులు నిర్వహిస్తున్నామన్నారు.

దేశంలోని వివిధ రాష్ట్రాలనుంచి కౌన్సిలింగ్‌కు హజరైన విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రాజగోపాల్ తెలిపారు. అడ్మిషన్ల కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికవర్గ ఐక్యపోరాటాల సారథి సిఐటియు

- కార్మికహక్కులకోసం పోరాటాలకు సిద్దంకండి
- స్వర్ణోత్సవ ప్రారంభ సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గఫూర్

విశాఖ సిటీః కార్మికవర్గ ఐక్య పోరాటాలకు సారధ్యం వహిస్తూ కార్మిక సంఘాలకు కేంద్రంగా సిఐటియు పనిచేస్తుందని సిఐటియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎం.ఏ.గఫూర్ పేర్కొన్నారు. సిఐటియు 50 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గురువారం సిఐటియు గ్రేటర్ విశాఖ నగర కమిటీ ఆధ్వర్యంలో కళాభారతిలో స్వర్ణోత్సవాల ప్రారంభ సభను ఎం.ఏ.గఫూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970వ సంవత్సరంలో కార్మికవర్గ ఐక్యతకోసం సిఐటియు ఏర్పడిందన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణ, శాశ్వత ఉపాధి, అసంఘటితరంగ కార్మికుల హక్కుల సాధనకై విశాలమైన ఐక్య పోరాటాలు నిర్వహించిందన్నారు. పారిశ్రామిక విధానాలకు వ్యతిరేకంగా ఇప్పటి వరకు 17 జాతీయ సార్వత్రిక సమ్మెలను నిర్వహించిందన్నారు. భారతదేశంలో సమసమాజ స్థాపనకొరకు, దోపిడీలేని సమాజంకొరకు, కార్మికవర్గ రాజ్య స్థాపనకొరకు సిఐటియు కృషిచేస్తుందన్నారు.

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ విశాఖ నగరంలో 1974లో ఆంధ్రా యూనివర్శిటీలో మొట్టమొదటిసారి సిఐటియు అఖిల భారత కౌన్సిల్ సమావేశాలు నిర్వహించామని అప్పటికి ఈ ప్రాంతంలో వ్యక్తులుగా మాత్రమే ఉద్యమం ఉండేదన్నారు. నగరంలో సిఐటియు విస్తరించడానికి అఖిలభారత నాయకులు కాౣపి.రామ్మూర్తి, నండూరి ప్రసాదరావులు ఎంతో సహకారం అందించారన్నారు. సిఐటియు నాయకత్వంలో ఆంధ్రాస్టీల్, ఎకె కార్పొరేషన్, గాయిత్రి కనస్ట్రక్షన్స్, చిట్టివలస జ్యూట్‌మిల్, ట్రాలర్స్ కార్మికులు చేసిన పోరాటాలు చరిత్రలో మైలురాళ్లుగా నిలిచాయన్నారు.

అసంఘటితరంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు, ఉద్యోగ భద్రత, ఇఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ సాధనకోసం, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, స్కీంవర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మరిన్ని పోరాటాలు చేయాలన్నారు.

ఈ కార్యక్రమానికి ముందుగా సిఐటియు సీనియర్ నాయకులు కె.బి.ఆర్.ప్రసాద్ జెండావిష్కరణ చేశారు. ఈ సభకు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు అజయ్‌శర్మ, వివిఎస్‌పద్మనాభరాజు, ఎస్ జ్యోతీశ్వరరావు, బి.గంగారావు, పి వెంకటరెడ్డి, ఎన్.రామారావు, దాస్, రాజేశ్వరరావు, వై.రాజు, జగన్, సుబ్బారావు, వైటిదాస్, అయోద్యరాంలతో పాటు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, కార్యదర్శి జి.కోటేశ్వరరావు, శ్రామిక మహిళా నాయకులు కామేశ్వరి, అరుణ, మణి పాల్గొన్నారు.

నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ 2020 మే 30 వరకు అన్ని యూనియన్లు, ప్రాంతాల్లో సిఐటియు స్వర్ణోత్సవాలు జరిపి, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చి వందన సమర్పణ చేశారు.

## దేశ అభ్యున్నత

# మోడీ తోనే సాధ్యం

## : పాలిమేర శ్రీనివాసరావు



ములగాడ: 2014 ఎన్నికల్లో గెలిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి ప్రజల జీవితాల్లో ఆనందాలను నింపారని 2019 సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజార్టీ సాధించి ప్రతిపక్ష పార్టీలను తిప్పికొట్టారని స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాలిమేర శ్రీనివాసరావు అన్నారు పారిశ్రామిక ప్రాంతం 47 పరిధిలోగల గాజువాక డిపో వద్ద గురువారం రెండోసారి ప్రధాన మంత్రి మోడీ ప్రమాణ స్వీకారం సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి సంబరాలు జరుపుకున్నారు ముందుగా కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు మోదీ మోదీ అంటూ నినాదాలు చేస్తూ భారీగా బాణసంచా కాల్చి అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకున్నారు అనంతరం స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ

నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలు భారత దేశ అభివృద్ధికి బాగా తోడ్పడడమే కాకుండా పేద ప్రజలకు అండగా నిలుస్తాయని రైతు అభ్యున్నతకి ఎన్నో రకాలుగా మేలు చేకూరుస్తున్న రని ఎంత గొప్ప విజయం సాధించిన మోదీకి పారిశ్రామిక ప్రజలందరూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కే విజయబాబు

ఎస్ మహేష్ ది నాగేశ్వరరావు సత్యనారాయణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం

**మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ**

ఉన్నత విద్యా విభాగము

(భాషా విభాగము)

శాస్త్రీ భవన్, న్యూఢిల్లీ

**రాష్ట్రపతి అవార్డులు - 2019 కొరకు నామినేషన్ల ఆహ్వానం**

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఉన్నత విద్యా విభాగము, భాషా విభాగము, భారత ప్రభుత్వం, శాస్త్రీ భవన్, న్యూఢిల్లీ వారు సంస్కృతం, పాళి, ప్రకృత్, అరబిక్, పర్షియన్, శాస్త్రీయ ఒరియా, శాస్త్రీయ కన్నడ, శాస్త్రీయ తెలుగు మరియు శాస్త్రీయ మళయాళం భాషాలలో ప్రఖ్యాత స్కాలర్లకు గౌరవ సర్టిఫికేట్ మరియు ఇవే రంగాల్లో యువ స్కాలర్లకు మహర్షి బద్రయన్ వ్యాస్ సమ్మాన్ రాష్ట్రపతి అవార్డులు ప్రధానమునకై నామినేషన్లు/సిఫార్సులు కోరుచున్నారు. ఈ అవార్డులకై నామినేషన్ల దాఖలకు గడువు తేది 15 జూన్, 2019 మరిన్ని వివరాలు మరియు నానేటింగ్ నమూనాల కొరకు దయచేసి **www.mhrd.gov.in** ను ప్రకటనల విభాగముతో లేదా **www.sanskrit.nic.in** లో చూడగలరు.

సెక్రటరీ పరిధిలో (సంస్కృతం)

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

davp 21212/11/0001/1920

# విజయభాను సంపాదకీయం

## సార్క్ సంధానానికి బిమ్‌స్టెక్

ప్రధాని నరేంద్ర మోదీ రెండవ పర్యాయం ప్రమాణస్వీకారం సందర్భంగా బంగాళాఖాత తీర కూటమి (బిమ్‌స్టెక్) దేశాల నాయకులను ఆహ్వానించాలని నిర్ణయించడం తూర్పు దేశాలతో అనుసంధానాన్ని పెంచుకోవాలన్న విధానానికి అనుగుణంగా ఉన్నది. మొదటి పర్యాయం ప్రమాణస్వీకారం చేసినప్పుడు దక్షిణాసియా (సార్క్) కూటమి దేశాలను ఆహ్వానించిన మోదీ ఈ సారి తూర్పు వైపు చూపు నిలిపారు. ఈ బిమ్‌స్టెక్ దేశాలలోని బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, భూటాన్ దేశాలు సార్క్‌లో కూడా సభ్యదేశాలే. ఈసారి అదనంగా కిర్గిజ్ రిపబ్లిక్, మారిషస్ దేశాల నాయకులను కూడా ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించడం కూడా వ్యూహాత్మకమైనదే. రష్యా, చైనాలతో కూడిన షాంఘై సహకార సంస్థకు కిర్గిస్థాన్ అధ్యక్ష స్థానంలో ఉన్నది. అందువల్ల మధ్య ఆసియా దేశాలతో వాణిజ్య సంబంధాలకు, అనుసంధానానికి కిర్గిజ్‌స్థాన్ వేదికగా ఉపయోగపడుతుంది. భారత్ వ్యూహంలో హిందూ మహాసముద్ర ప్రాంతం కీలకంగా మారినందు వల్ల మాల్దీవులు, మారిషస్ దేశాలకు ప్రాధాన్యం ఏర్పడ్డది. ఈసారి మాల్దీవుల అధినేతను ఆహ్వానించనప్పటికీ, మోదీకి అక్కడి నాయకత్వంతో సౌహార్ద్ర సంబంధాలున్నాయి. మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్ జగనాథ్ ప్రవాస భారతీయులకు ప్రతినిధిగా గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో ఆయనను కూడా మోదీ ప్రమాణస్వీకారోత్సవానికి ఆహ్వానిస్తున్నారు. వాణిజ్యం, భౌగోళిక రాజకీయ వ్యూహాల్లో భారత్ అనివార్యంగా చైనాను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించక తప్పదు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రాంతీయ కూటముల మధ్య స్వేచ్ఛా వాణిజ్యాన్ని పెంపొందించుకోవడం కూడా అవసరమే. వాణిజ్యానికి అనుగుణంగా రహదారుల నిర్మా ణం తక్షణ అవసరం. హిందు మహాసముద్ర తీర దేశాల కూటమిలో మొత్తం 2.6 బిలియన్ జనాభా ఉన్నది. ఇక్కడ నౌకా మార్గాలు కీలకమైనవి. గంగానది, మెకాంగ్ నది తీరదేశాల కూటమి కూడా భారత్‌కు తూర్పుదేశాలతో సహకారానికి ఉద్దేశించినది. భారత్‌తో పాటు కంబోడియా, లావోస్, మయన్మార్, థాయిలాండ్, వియెత్నాం దేశాలు ఇందులో ఉన్నాయి. ఏ కూటమికి మరొకటి ప్రత్యామ్నాయం కాదు. దేని ప్రాధాన్యం దానిదే. అందువల్ల అన్నింటికీ ప్రాధాన్యం ఇచ్చే విధంగా విదేశాంగ విధానాన్ని రూపొందించుకోవాలె. బిమ్‌స్టెక్ దేశాలు భారత్‌కు, చైనాకు వ్యూహాత్మకంగా అత్యంత ప్రాధాన్యం గలవి. హిందు మహా సముద్రం మీదుగా వెళ్ళే నౌకలు మలాకా జలసంధి ద్వారా సాగుతాయి. ఈ జలసంధిపై పట్టు చైనా వాణిజ్యానికి కీలకం. అందువల్ల బంగాళాఖాత తీర దేశాలలో కూడా పట్టుకోసం చైనా ప్రయత్నిస్తున్నది. భారత్, భూటాన్ మినహా, ఇతర బిమ్‌స్టెక్ దేశాలలో చైనా భారీ పెట్టుబడులు పెడుతూ మౌలిక వసతుల ప్రాజెక్టులను చేపట్టింది. ప్రపంచ వాణిజ్యం లో 25 శాతం బంగాళఖాతం సమీపంగానే సాగుతుంది. ఇక్కడ వనరులు కూడా పుష్కలం గా ఉన్నాయి. అందుకని భారత్ ఈశాన్య దేశాల మీదుగా తూర్పు, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసుకోవడంపై చాలాకాలం కిందటే దృష్టిపెట్టింది. 2016లో గోవాలో బ్రిక్స్ కూటమి సమావేశం జరుగుతున్నప్పుడే ప్రధాని మోదీ బిమ్‌స్టెక్ భేటీని నిర్వహించారు. 1997లో ఏర్పాటయిన బిమ్‌స్టెక్‌లో మొదట భారత్‌తోపాటు బంగ్లాదేశ్, శ్రీలంక, థాయిలాండ్ మాత్రమే ఉండేవి. మయన్మార్, నేపాల్, భూటాన్ ఆ తర్వాత చేరాయి. ఇప్పుడు ఆఫ్ఘనిస్థాన్, మాల్దీవ్స్, పాకిస్థాన్ మినహా దక్షిణాసియా దేశాలన్నీ ఉన్నాయి. బిమ్‌స్టెక్ దక్షిణాసియాకు, ఆగ్నేయాసియాకు వారధి. మయన్మార్‌తో భారత్‌కు సరిహద్దు ఉన్నది. ఈశాన్య రాష్ట్రాల నుంచి మయన్మార్ మీదుగా థాయిలాండ్‌కు భారీ రహదారి ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన ఉన్నది. బిమ్‌స్టెక్ దేశాలలో మొత్తంగా 1.5 బిలియన్ జనాభా ఉన్నది. ప్రపంచ జనాభాలో ఇది 22 శాతం. ఈ ప్రాంత స్థూల దేశీయోత్పత్తి 2.8 ట్రిలియన్ డాలర్లు. బిమ్‌స్టెక్ దేశాల మధ్య నౌకాయానానికి కూడా ప్రాధాన్యం ఉన్నది. అయితే ఈ కూటమి ఇంకా పటిష్టమైనదిగా రూపొందలేదు. పాకిస్థాన్ వైఖరి మూలంగా సార్క్ సంబంధాలలో పురోగతి లేని మాట నిజమే. కానీ బిమ్‌స్టెక్ దేశాలను ఆహ్వానించడాన్ని పూర్తిగా పాకిస్థాన్ వ్యతిరేక చర్యగా చూడకూడదు. సార్క్ భారత్ చుట్టూ రా దేశాలతో కూడిన దట్టమైన కూటమి. కానీ బిమ్‌స్టెక్ దేశాలు తీర ప్రాంతాలలో చెల్లాచెదురుగా ఉంటాయి. బిమ్‌స్టెక్ సంబంధాలు కూడా గొప్పగా లేవు. సార్క్ విషయంలో భారత్‌కు స్పష్టత ఉన్నందువల్ల ఇందుకు విరుగుడుగా ఉపప్రాంతీయ కూటములను కూడా ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, నేపాల్ (బీబీఐఎన్) కూటమి ఈ విధంగా ఏర్పాటైందే.

# ఓటమి గెలుపునకు పునాది - సబ్బంహరి



భీమునిపట్నం : టీడీపీ ఓడిపోయామని భాధపడ వద్దని, ఓటమి గెలుపునకు పునాది వేస్తుందని భీమిలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి సబ్బంహరి అన్నారు. ఆనందపురం మండలం, పెద్దిపాలెం లో వున్న కళ్యాణ మండపంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వారికి గెలుపు ఓటములు సహజమని ఏదో చిన్న లోపముంటే .అదే ఓటమికి నాంది పలుకుతుందని అన్నారు. అది ఏమిటో గుర్తించాలని, ప్రతీ నాయకుడు, కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్ళి వారి సమస్యలను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు కర్రి సీతారాం, గాడు. వెంకటప్పడు, బంటుపిల్లి మణిశంకర్ నాయుడు, కోరాడ నాగభూషణం, కాళ్ళ నగేష్, కొప్పలరమేష్, గంటా నూకరాజు, భీమిలి నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణమండపాన్ని ప్రారంభించిన మాజీ ఛైర్‌పర్సన్



భీమునిపట్నం : తగరపువలస కళ్యాణమండపంలో వివాహాలు జరుపు కోవడానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ కొప్పల ప్రభావతి, కొప్పలరమేష్ లు అన్నారు. తగరపువలస రాజవీధి, అమ్మవారి చదును వద్ద గ్రామ ప్రజలు నిర్మించిన కళ్యాణమండపంను వారు ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ వివాహాలు చేసుకోవడం కోసం కళ్యాణ మండపాలు ఎంతో అవస రమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తమ్మిన వెంకటరావు, తమ్మిన సూరి బాబు, జగ్గుపల్లి సత్యనారాయణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా అనకాపల్లి ఆర్యవైశ్యులు పేదలకు మజ్జిగ, బిర్యాని ప్యాకేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా పట్టణ వైసీపీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, కొణతాల మురళీకృష్ణ, పలక రాము, ఆళ్ల నాగేశ్వరరావు, జాజుల రమేష్, బొడ్డేడ అప్పారావు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.**

# మంత్రి మల్లాడిని ఆలింగినం చేసుకొని ఘనంగా సత్కరించిన సీఎం జగన్




యానాం : పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావును ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆలింగనం చేసుకుని ఘనంగా సత్కరించడంపై యానాం ప్రజలు ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు. గురువారం విజయవాడ ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో అత్యంత వైభవంగా ప్రజల సమక్షంలో ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా వైసీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి పుదుచ్చేరి ప్రభుత్వం తరపున హాజరైన పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు వైఎస్ కుటుంబ సభ్యులు ఆశీనులైనారు. సిఎంగా జగన్ ప్రమాణ స్వీకారం ముగిసిన తరువాత తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌ను, డిఎంకె అధినేత స్టాలిన్‌ను జగన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లాడి సిఎం జగన్‌ను దుశ్శాలువతో సత్కరించి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విగ్రహాన్ని బహూకరించారు. అనంతరం మంత్రి మల్లాడిని సిఎం వైఎస్ జగన్ దుశ్శాలువా కప్పి, తెలుగుమాత విగ్రహాన్ని బహూకరించి ఆలింగనం చేసుకున్నారు. వైఎస్.రాజశేఖరరెడ్డికి అత్యంత ఆప్తుడుగా పేరుగాంచిన మంత్రి మల్లాడి గడిచిన పార్లమెంటు, అసెంబ్లీ ఎనిష్టుకలలో వైసీపీకి అనుకూలంగా పనిచేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించాలని విస్త్రతంగా ప్రకటనలు చేశారు. ఎన్నికలకు ముందు వైసీపీకి 135 స్థానాలు, పార్లమెంటు స్థానాలు 19 వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. యానాంకు సంబంధించిన పనులు జరగకుండా చంద్రబాబు అడ్డుకోవడంపై కేంద్ర ప్రభుత్వానికి అప్పట్లో ఫిర్యాదులు చేశారు.



**వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పెదవాల్తేరు గాంధీసెంటర్‌లో పెద్ద ఎత్తున వైకాపా అభిమానులు, యువకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ఆనందోత్సాహాలలో తెలిపోయారు. సెంటర్ వద్ద గల రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ఎత్తున కేక్ కట్ చేసి అభిమానలందరూ పరస్పరం తినిపించుకున్నారు. కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షుడు నీలా రెడ్డి, నాయకులు కందుకూరి శ్రీనివాస రెడ్డి, వెంకట రమణ, ఎల్. అప్పల రెడ్డి, చిల్లా రామారావు తదితరులు పాల్గొన్నారు.**

## సమయం

### మధుర భాషణం

**మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం**
**ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట**
**వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం**
**జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి**
**ప్రేమతో కూడిన మధురమైన పలుకులు**
**నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి**
**మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు**
**అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు**
**కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి**
**మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును**
**మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు**
**మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం**
**అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు**
**ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు**
**మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం**
**మహనీయిలుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం**

**కవిత రచన :**
**సి. ప్రతాప్**

## పంచాంగం

మాసం : వైశాఖ తిథి :ద్వాదశి ప.3.38; అశ్విని రా.11.09; సా.వ.6.54ల 8.36.

**శుక్రవారం 31-05 -2019**

**మేషం** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిధునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్య వేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అన ర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు.



# లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!

## సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోద్దై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమ రాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంత్తాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారు ముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామి వారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణుచిత్తుడు బాధపడుతుంటే.. రంగనాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. గంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీ స్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు.

ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది.దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు.

అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# పెద్దాపురంలో తగ్గిన ఉష్ణోగ్రత

పెద్దాపురం : గత కొద్ది రోజుల నుండి 45 డిగ్రీలు ఉష్ణోగ్రతతో మాడిపోయిన పెద్దాపురం పట్టణ ప్రజలు గురువారం కొంత ప్రశాంతత పొందారు. బుధవారం సాయంత్రం ఎక్కువ సేపు చిరుజల్లులుగా కురిసిన వర్షంతో సేద తీరిన ప్రజలకు గురువారం ఉదయం నుండి ఆకాశం మేఘాలతో నిండి, మబ్బుల వలన ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందారు. అదే వాతావరణం రాత్రి వరకు కొనసాగి 36 డిగ్రీల ఉష్ణోగ్రతకు తగ్గడంతో ప్రజలు తమ దినసరి కార్యక్రమాలు కొనసాగించారు. వ్యాపారసంస్థలు కొన సాగినవి. సుమారు 30 గ్రామాల ప్రజలు పట్టణానికి తమ కుటుంబాలతో వచ్చి వెండి, బంగారు నగల షాపులల తమ కార్య క్రమాలు కొనసాగించారు. మొత్తంగా గత కొన్ని దినాల నుండి తీవ్ర ఉష్ణోగ్రతలతో తహ,తహలాడిన పట్టణ ప్రజలకు గురువారం నాటి వాతావరణం ఆహ్లాదం కలిగించినదనే చెప్పవచ్చు.

## జగన్మోహనరెడ్డి ప్రమాణ స్వీకార సంబరాలు

పెద్దాపురం : రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కుమారులు, రాష్ట్ర వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు అయిన జగన్మోహనరెడ్డి గురువారం 12గంల 20 నిIIలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పెద్దాపురం ఆంజనేయస్వామి గుడి సెంటరులో అభిమానులు భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పట్టణ పార్టీ నాయకులు నెక్కంటి సాయి, కనకాల సుబ్రహ్మణ్యం, ముప్పన వీర్రాజు (జిజి)ఒత్త వీరన్న, కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్, పొలమరశెట్టి సత్తిబాబు, పెట్ల నూకరాజు, కరుమూరి సూరిబాబు, గొలబాబు తదితర కార్యకర్తల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో హాజరైన అభిమానుల సమక్షంలో ఈ సంబరాలను నిర్వహించారు. అనంతరం భారీగా బాణసంచా కాల్చి, స్వీట్లు పంచి తమ సంతోషాన్ని, ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## జూన్ 1 నుండి ఇగ్నో పరీక్షలు

### విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో 5 పరీక్షాకేంద్రాలు

విశాఖపట్నం : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) నిర్వహించే వార్షిక పరీక్షలు జూన్ నెల ఒకటవ తారీఖునుండి మొదలవుతున్నాయి. విశ్వవిద్యాలయం ఇందుకు తగిన అన్ని ఏర్పాట్లు చేసింది. విదేశాలలో 16 పరీక్షా కేంద్రాలతో పాటు దేశవ్యాప్తంగా 910 పరీక్షా కేంద్రాలలో సుమారు 7 లక్షల 60 వేలమంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. అంతేకాకుండా దేశంలోని వివిధ జైళ్ళలో 123 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో 5 కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసారు. ఈ మేరకు విద్యార్థుల హాల్ టికెట్లు ఇగ్నో వెబ్‌సైట్‌లో ఉంచబడ్డాయి. అర్హులైన విద్యార్థులందరూ తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసు కుని వాటితోపాటు విశ్వ విద్యాలయం జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డులు తీసుకొని వెళ్ళాలని అధికారులు సూచించారు. జూన్ 29 వరకు జరగబోయే ఈ పరీక్షల్ని ఆయా పరీక్ష కేంద్రాల సహకారంతో ప్రశాంతంగా, సమర్థవంతంగా జరపడానికి తగిన అన్ని ఏర్పాట్లు చేసామని విశ్వవిద్యాలయం ప్రకటించింది. పరీక్షలు, హాల్ టికెట్ల వివరాలకోసం ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని గానీ విశాఖపట్నం, గాజువాక, కాకినాడ, రాజమండ్రి, విజయనగరంలలో ఉన్న ఇగ్నో పరీక్షా కేంద్రాల్ని గానీ సంప్రదించాలి.

## నేడు వరల్డ్ నో టొబాకో డే

విశాఖపట్నం : వరల్డ్ నో టొబాకో డే నిర్వహించడము జరుగుచున్నది. ప్రపంచ వ్యాప్తంగా నియంత్రించగలిగే దీర్ఘకాలిక వ్యాలు ఎక్కువగా పొగాకు ఉత్పత్తుల వలన సంబవించుచున్నాయి. పొగాకు వాడకము వలన ప్రపంచములో సంవత్సరానికి 60 లక్షల మంది, మన భారతదేశములో 10 లక్షల మంది మృతి చెందుచున్నారు. పరోక్షంగా పొగ పీల్చుట వలన 6 లక్షల మంది ముందుగా మృతి చెందుచున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, పిల్లలు మృతి చెందుచున్నారు. మాములుగా వ్యక్తుల కంటే పొగాకు వాడేవారు 12 నుండి 14సంవత్సరముల వృద్ధాప్యము, ముందుగా మృతి చెందుతున్నారు. మనము కాల్చే ప్రతీ సిగరెట్ జీవతములో 11 నిముషముల అయస్సు తగ్గిస్తుంది. పొగాకు అత్యంత ప్రమాదకరమైనది. పొగాకు ఉత్పత్తు లలో 400 రకాల రసాయనముల మిశ్రమము 200 రకముల విషపదార్ధములు ఉంటాయి. వీటి వలన 60 రకాల కేన్సర్లకు కారణములు అయ్యే అవకాశముంటుంది. పొగాకు వాడటము వలన నోటి కేన్సర్, కాలేయ కేన్సర్, ఉపిరితిత్తుల కేన్సర్, గుండె సంబందిత వ్యాధులు, గర్భాశయ కేన్సర్,మధుమేహము, మెదడు దెబ్బ తినడము, శ్వాసకోస సంబందిత వ్యాధులు, జడత్వము, అలర్జీ వంటి వ్యాధులు సంబవిస్తాయి. డా.ఎస్.తిరుపతి రావు వారి కార్యాలయము నుండి ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభిస్తారు.

**రేషన్ కార్డు పడిపోయినది**

యానాం ఓల్డ్ రాజీవ్‌నగర్‌కు చెందిన కొప్పాడి వీర మహేశ్వరరావు, S/o. వెంకటేశులు కు చెందిన రేషన్ కార్డు నెం. 467058 పడిపోయినది. ఈ నెల 22వ తేదీన ఓల్డ్ రాజీవ్‌నగర్ నుండి యానాం జైలు వీధి మీదుగా వెళ్తుండగా మార్గమధ్యంలో పడిపోయినది. ఇది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

కొప్పాడి వీర మహేశ్వరరావు
S/o. వెంకటేశులు
డోర్ నెం. 11-055, ఓల్డ్ రాజీవ్‌నగర్
యానాం.
సెల్ నెం:8712392012

## పలు గ్రామాల్లో కౌలు రైతుల గ్రామసభలు

గొలుగొండ : మండలంలోని పాత కేడిపేట, సిహెచ్. నాగా పురం, తాళ్లచీడికాడ, లింగం దొరపాలెం, కొత్తమల్లంపేట గ్రామాల్లో గురువారం కౌలు రైతుల గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి టి.మధుసూదనరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న కౌలు రైతులందరు రుణ అర్హత పత్రాలను(ఎల్ఇసి) చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.బాలం నాయుడు, గోవింద రావు, రైతులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన వైసీపీ సంబరాలు



భీమునిపట్నం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా భీమిలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆధ్వర్యంలో భీమిలి పాత బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి జై జగన్ జై జగన్ జై అవంతి నినాదాలు చేసారు. అవంతి క్యాంప్ కార్యాలయంలో ముత్తంశెట్టి.మహేష్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్స్ పంచుకొని తీన్మార్ డప్పులతో, డాన్సులు వేసి బాణాసంచా కాల్చారు. అనంతరం భీమిలి ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు అవంతి. మహేష్ పాలు, పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మహేష్ మాట్లాడుతూ పేదల పెన్నిధి రాజశేఖర రెడ్డి పాలన ఆదర్శంగా వై. ఎస్.జగన్ పరిపాలన సాగుతుందని, నవరత్నాల తో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.

అదే విధంగా భీమిలి అభివృద్ధి కి కూడా అవంతి శ్రీని వాసరావు ప్రత్యేక ప్రణాళిక తో ముందుకెళ్తారని అంచెలంచెలుగా అన్ని సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చిల్లా కరుణాకర్ రెడ్డి, అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, మైలపిల్లి షణ్ముఖరావు, కదిరి ఎల్లాజీ, రామసూరప్పడు, భాస్కర్ రెడ్డి , జగ్గుపిల్లి ప్రసాద్ , జీరు వెంకట రెడ్డి, గుండాసు. మధునాయుడు, బింగి కిరణ్ రెడ్డి, ఉప్పాడ నాగేశ్వరరావు, బాకీ రమణ రెడ్డి, ఎర్రయ్య రెడ్డి, అప్పి కొండ అప్పలనాయుడు, మైలపల్లి లక్ష్మణరావు,పాసి స్వర్ణ లత, అల్లిపిల్లి ఎర్రమ్మ, జీరు సుజాత, చిప్పాడ వెంకటేష్, నమో నారాయణమ్మ, ఆర్.ప్రభాకర్ నాయుడు, సాగి అప్పల నరసింహరాజు కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పుదుచ్చేరి మంత్రి మల్లాడికి అరుదైన గౌరవం

### ముఖ్యమంత్రి జగన్‌ను సత్కరించిన మల్లాడి



విజయవాడ : ఇందిరాగాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్య మంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకార సభలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావుకి అరుదైన గౌరవం దక్కింది జగన్మోహన్రెడ్డి నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తరువాత తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, తమిళనాడు డీఎంకే అధినేత స్టాలిన్, పుదుచ్చేరి ప్రభుత్వం ప్రతినిధి శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావులు జగన్మోహన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు అనంతరం జగన్ మోహన్ రెడ్డి వీరిని జ్ఞాపికతో సత్కరించి ఆలింగనం చేసుకున్నారు కేంద్రపాలిత ప్రాంతమైన యానం ప్రాంత ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ లో అంతర్భాగమైన యానం ప్రాంతం నుండి ఓటమి ఎరుగని నాయ కుడిగా పుదుచ్చేరి ప్రభుత్వంలో ఇప్పటికే మూడు సార్లు మంత్రి గాను ఆరు సార్లు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి మల్లాడికి ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేయ నున్న జగన్మోహన్రెడ్డి నుండి ప్రత్యేక ఆహ్వానం అందడంతో ఈ కార్య క్రమానికి గురువారం హాజరైన మంత్రి మల్లాడికి విజయవాడలోని ఘన స్వాగతం పలికారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో జగన్మో హన్రెడ్డి మల్లాడిని ఘనంగా సత్కరించారు ఈసందర్భంగా మల్లాడి మాట్లాడుతూ ఈ గౌరవం యానాం ప్రజలకు దక్కింది అన్నారు.

# అనకాపల్లిలో వైసీపీ నాయకులు సంబరాలు



అనకాపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం మహోత్సవం సందర్భంగా అనకాపల్లిలో గురు వారం వైసీపీ నాయకులు సంబరం అంబరాన్ని అంటింది. ప్రమాణ స్వీకార కార్యక్రమం పురస్కరించుకుని పట్టణ పార్టీ ఆద్వర్యంలో నెహ్రూచౌక్ జంక్షన్‌లో ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా భారీ ఎత్తున బాణాసంచా కాల్చి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ వైఎస్ జగన్ ముఖ్య మంత్రి అవడంపై ఆంధ్రరాష్ట్ర ప్రజలు అందరూ ఆనందంతో ఉనారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జగన్‌తోనే మేలు జరుగుతందన్నారు. ముందుగా ఉడ్‌పేటలో గల పట్టణ అధ్యక్షుడు జానకిరామరాజు కార్యాలయం నుంచి వైసీపి నాయకులు కార్యకర్తలు ర్యాలీగా నెహ్రూచౌక్ జంక్షన్‌కి బయలుదేరి వచ్చారు. ఈ ర్యాలీని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, సూరిశెట్టి రమణ అప్పారావు, జాజుల రమేష్, వినకోట రాజాన సతీష్, కొణతాల మురళీకృష్ణ, పెతకంశెట్టి జగన్మోహన్, గైపూరి రాజు, కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నర్సీపట్నం : సిఐటియు 50వ స్వర్ణోత్సవాలు సందర్భంగా నర్సీపట్నం సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కనకదుర్గ, టెక్నిషియన్ ప్రసాద్ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ నాయకులు ఎ.రాజు మాట్లాడుతూ 2019 మే 30కి సిఐటియు ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నేటి నుండి సంవత్సరం పాటు దేశ వ్యాప్తంగా సాంస్కృతిక, క్రీడా, సేవా కార్యక్రమాలు స్వర్ణోత్సవాల్లో భాగంగా నిర్వహించాలని సిఐటియు ఆఖిల బారత కమీటి పిలుపు ఇచ్చింది. ఈ యాబై ఏళ్లలో కార్మిక, ఉద్యోగుల సమస్యల పై నిరంతరం పోరాడి, వారికి అండగా నిలిచింది సిఐటియు అన్నారు. నేడు కార్మిక, ఉద్యోగుల సమస్యలను నూతన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చేయాలని ఆశీస్తున్నామన్నారు. లేని యడల భవిష్యత్ పోరాటాలుకు సిద్ధం కావాలని కార్మిక, ఉద్యోగులకు సిఐటియు విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ ప్రదాన కార్యదర్శి అడిగర్ల రాజు, అధ్యక్షులు డి. సత్తిబాబు, కె. ప్రసన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రామకృష్ణ, ఐద్వా నాయకులు కెవి.సూర్యప్రభ, ఎల్.గౌరి, ఈరెల్లి చిరంజీవి, ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరమణ, రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



ములగాడ: పారిశ్రామిక ప్రాంతం 49వవార్డు పరిధిలో గల త్రినాథ పురంలో గురువారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మల్కాపురం సిఐటియు జోన్ కార్యదర్శి పి.పైడిరాజు పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సిఐటియు ఏర్పడినప్పటికీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందని 1970 మే 30 తేదీన సిఐటియు ఆవిర్భవించింది అన్నారు.

కార్మిక వర్గాన్ని సంఘటితపరిచి హక్కులను సాధనాలను వర్గ పోరాటాల ద్వారా దేశంలో కార్మిక వర్గ రాజ్య స్థాపన అంతిమలకే పోరాడుతుందని కార్మికుల ఐక్యత ఉద్యమాల్లో సవాళ్లు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మల్కాపురం జోన్ అధ్యక్షులు కే పెంటారావు సిఐటియు నాయకులు బి జగ్గు నాయుడు అర్జున్ రావు రామ్ నాయుడు ధర్మారావు రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 6 నుంచి 21వరకు

భీమునిపట్నం : పాలిటెక్నిక్ కోర్సుల్లో ఈ ఏడాది నుండి తొలి సారిగా జూన్ ఆర్ నుండి ఇరవై ఏడు తేదిల్లో అడ్వాన్స్ సప్ల మెంటరీ పరిక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర సాంకేతిక విద్యామండలి చర్యలు తీసుకొంటోందని.ఇటీవల పాలిటెక్నిక్ కోర్సుల పరీక్ష ఫలితాలు వెల్లడించిన నేపెద్యంలో ఈసారి అడ్వాన్స్ సప్లమెంటరీ పరిక్షలు నిర్వహిస్తున్నామని వివిధ పరీక్షలలో తప్పిన విద్యార్థులు భీమిలి ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో ఫీజులు చెల్లించాలని కళాశాల ప్రిన్సిపల్ పి.వి.శ్రీనివాసరావు తెలిపారు. ప్రదమ ద్వితీయ, తృతీయసంవత్సరం విద్యార్థులు తాము చదివిన విద్యా సంవత్స రానికి ఎన్ని సబ్జెక్టులు తప్పినా ఫీజు 550 చెల్లించాలని, అపరాధ రుసుము 600 తో కలిపి మొత్తం 1150 చెల్లించి ఈ నెల 31,జూన్ ఒకటి తేదిల్లో కూడా అన్‌లైన్‌లో గాని భీమిలి ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో ఫీజులు చెల్లించ వచ్చని ఆయన తెలిపారు.

## జగన్ ప్రమాణ స్వీకార సంబరాలు



భీముని పట్నం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా జై జగన్ జై జగన్ జై అవంతి నినాదాలు చేస్తూ భీమిలి లో చిన్నా బజార్ వద్ద కేక్ కట్ చేసి కార్యకర్తలు స్వీట్స్ పంచుకొని సంబరాలు జరుపుకున్నారు .పాద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, నాగేంద్ర కుమార్, ఎర్నింటి అప్పారావు, బోని సంజీవ్ రావు, అప్పి కొండ అప్పలనాయుడు, మైలపిల్లి.లక్ష్మణరావు, సంకురుభుక్త రమేశ్, కంటుభుక్త.ముత్యాలరావు ,మొకర శంకర్, సారిక. అప్పలనాయుడు, బోని.సురేష్,ఎం. గౌరీ శంకర్, బోని.శ్రీను,కాళ్ల. రాజేష్, పాగిరీ బుల్లి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మార్సీకి పాఠ్య పుస్తకాలు

కోటవురట్ల : వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన పాఠ్య పుస్త కాలు మండల విద్యాశాఖ కార్యాలయానికి చేరాయి. ఒకటి నుంచి పదో తరగతి వరకు 24,046 పాఠ్య పుస్తకాలు అవసరం. ప్రస్తుతం 21,613 పుస్తకాలు వచ్చాయి. ఇంకా 3,033 రావలసి ఉన్నట్లు ఎంఇఒ డివిడి.ప్రసాద్ తెలిపారు. ఈ పుస్తకాలను మండలంలోని 36 ప్రాథమిక, 10 ప్రాథమికోన్నత, 5 ఉన్నత పాఠ శాలలకు సరఫరా చేస్తామన్నారు. నెలాఖరుకు అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను చేరవేస్తామని పాఠశాలలు తెరిచిన వెంటనే విద్యా ర్థులకు అందజేయనున్నట్లు తెలిపారు.

## పిల్లలకు బాహ్య ప్రపంచాన్ని చూపించాలి




విశాఖపట్నం : వీఎంఆర్‌డిఏ వేసవి శిక్షణా తరగతుల ముగింపులో సంయుక్త కలెక్టర్ సృజన వి ఎం ఆర్ డి ఏ, మే 30: టెలివిజన్, మొబైల్ ఫోన్లతో కాలం గడిపే పిల్లలకు తల్లి దండ్రులు ఇలాంటి ఒక బాహ్య ప్రపంచాన్ని చూపించాలని సంయుక్త కలెక్టర్ డా. జి. సృజన అన్నారు. వీఎంఆర్‌డిఏ ఆధ్వర్యం లో నిర్వహించిన వేసవి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జేసి హాజరైనారు. నెల రోజులు శిక్షణా కాలం లో పిల్లలు నేర్చుకున్న కార్యక్రమాల ప్రదర్శనను ఆద్యంతం ఆమె వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ బాలల ప్రాంగణం ఈ కార్యక్రమాలతో సార్ధకం అయ్యిందని అభిప్రాయపడ్డారు. సమిష్టిగా పిల్లలు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల సమగ్రత, విశాల దృక్పథం అలవడతాయని, కూపస్త మండూకాళ్లా పిల్లలను పెంచకూడదని హితవు పలికారు. వీఎంఆర్‌డిఏ కమిషనర్ బసంత్ కుమార్ మాట్లాడుతూ నెలరోజుల పాటు ఆటవిడుపుగా చక్కగా నేర్చుకున్నారని, భవిష్యత్తులో కూడా వారికి ఆసక్తి ఉన్న రంగం లో కొనసాగించాలని అన్నారు. చదువులమీదే కాక ఆటపాటల పై కూడా దృష్టి పెట్టాలని, ఆటపాటల ద్వారా వడిదుడుకులను తట్టుకునే శక్తి పిల్లలకు వస్తుందన్నారు. ఉన్నత స్థానాలకు ఎదిగిన వారంతా ఒక్క రాత్రి లో గొప్పవారు కాలేదని, పిల్లలకు తల్లిదండ్రులు కష్టపడే తత్వాన్ని నేర్పాలని హితవు పలికారు. బాలల ప్రాంగణంలో పిల్లల కార్యక్రమాలకోసమే మొదటి ప్రాధాన్యతనిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలకు పూర్తిగా ఉచితంగా ప్రాంగణాన్ని ఇస్తున్నామని అన్నారు. పిల్లల ఆటలకు ప్రాధాన్యతనిచ్చేందుకే ఇటీవల జాతీయ చెస్ ఛాంపియన్షిప్ ను వీఎమ్ర్డిఏ ద్వారా స్పాన్సర్ చేశామని తెలిపారు. అనంతరం వేసవి శిక్షణా తరగతుల్లో శిక్షణ పొందిన బాలలకు సెర్టిఫికేట్లను, బహు మతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో వైజాగ్ ఫిల్మ్ సొసైటి సెక్రెటరీ నరవ ప్రకాశరావు, తల్లిదండ్రులు, పిల్లలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నర్సీపట్నం : నర్సీపట్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఈ నెల 31న నిర్వహించనున్నామని మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల అనిత అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. గౌరవ కౌన్సిలర్లు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# మారుమూల పంచాయతీలలో
## ఎంపిడిఓ పర్యటన



అనంతగిరి : మండలంలోని మారుమూల పంచాయతీ లైన జీనబాడు,పెదకోట, పినకోట, కివర్ల పంచాయతీ ల లో అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎవివి కుమార్ పర్యటించారు. గ్రామపంచాయ తీలలో సమస్యలపై ఆయన ఆరా తీశారు. మంచినీరు, ఇతర సమస్యలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధిహామీ పథకంలో పనులు ఎలా జరుగుతున్నాయో పర్యవేక్షిం చారు. జీనబడు, పెదకోట,పినకోట,కివర్ల పంచాయతీ లలో కార్యదర్శులు అందుబాటులో ఉండడం లేదని ఏపనికైనా వారు చెప్పిన ప్రదేశానికి వెళ్లి పనులు చేయించుకోవలసి వస్తుందని స్థానికులు ఎజూంశీ దృష్టికి తీసుకు వెళ్లారు.ఈ విషయం పై వారిమీద శాఖ పరమైన చర్యలకు సిపార్సు చేస్తామని ఆయన స్థానికులకు తెలిటటపారు అలాగే ఉపాధి చెల్లింపులు ఏవిధంగా జరుగుతున్నాయో అనే విషయం పై జీనబడు పోస్టు ఆఫీసు ను సందర్శించారు.మంచినీటి సమస్య పరిష్కారానికి పూర్తీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్థానికులకు తెలిపారు.ఈ పర్యటనలో ఆయనతో పాటు ఉపాధి హామీ సిబ్బందిఈసి పవన్ తది తరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ నిలుస్తాడు



సింధియా : ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా వైయస్‌జగన్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వైకాపా శ్రేణులు బారీ కేక్‌ను కట్ చేసి, సంబరాలు, మజ్జికపంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం మల్కాపురం, ప్రకాశ్‌నగర్ కూడలిలో జీవీయంసీ 48,49 వార్డులకు చెందిన వైకాపా శ్రేణులు ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం జరిగింది. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డి నూతన ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ లను అన్నీ అమలు చేసి ఏపీ ప్రజల మన్నలను పొందడమే కాక దేశానికి ఆదర్శ ముఖ్య మంత్రిగా నిలుస్తారని అన్నారు. ఈ సంధర్బంగా జగన్‌కు శుభాకాం క్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మర్టూరి చిన్నారావు, పిల్లాకన్నబాబు, చట్టినూకరాజు, సత్యన్నా రాయణ, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్సీకి పాఠ్య పుస్తకాలు

కోటవురట్ల : వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన పాఠ్య పుస్త కాలు మండల విద్యాశాఖ కార్యాలయానికి చేరాయి. ఒకటి నుంచి పదో తరగతి వరకు 24,046 పాఠ్య పుస్తకాలు అవసరం. ప్రస్తుతం 21,613 పుస్తకాలు వచ్చాయి. ఇంకా 3,033 రావలసి ఉన్నట్లు ఎంఇఒ డివిడి.ప్రసాద్ తెలిపారు. ఈ పుస్త కాలను మండలంలోని 36 ప్రాథమిక, 10 ప్రాథమి కోన్నత, 5 ఉన్నత పాఠశాలలకు సరఫరా చేస్తామన్నారు. నెలాఖరుకు అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను చేరవేస్తామని పాఠశాలలు తెరిచిన వెంటనే విద్యా ర్థులకు అందజేయనున్నట్లు తెలిపారు.

# 47 వార్డులో వైఎస్సార్ సీపీ నాయకుల సంబరాలు



ములగాడ: రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఈరోజు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా 47వ వార్డు హనుమాన్ సంజీవ్ కాలనీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మ అప్పారావు ఆధ్వర్యంలో గురువారం సంబరాలు ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు అధ్యక్షులు పుర్రి సురేష్ యాదవ్ పాల్గొని ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో వైయస్ జగన్ పేరుమీద ప్రత్యేక పూజలు గావించి తీర్థప్రసాదాలు స్వీకరించారు కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు అనంతరం ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జగన్మోహన్ రెడ్డి పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు ఇస్తారని రాష్ట్రంలో రాజన్న పాలన ప్రారంభమైనదని నేటి నుంచి అన్ని రంగాల్లోనూ రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ ఉద్దా భాస్కర రావు ధర్మాల పెంటారావు సూర్యనారాయణ సంపత్ సత్యనారాయణ పెద్దిరాజు అప్పలరాజు కృష్ణ అంగ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు మద్దతుగా దేవరాపల్లిలో బైకు ర్యాలీ
## - కిలపర్తి అధ్వర్యంలో భారీగా సంబరాలు



దేవరాపల్లి : విజయవాడలో వై ఎస్ .జగన్మోహన్ రెడ్డి ఏ పి నూతన ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేపట్టిన సందర్భంగా దేవరాపల్లిలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలారు .ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అధ్వర్యంలో ఉదయం ద్రోణం రాజు ఆడిటోరియం నుంచి భారీ బైక్ ర్యాలీ గ్రామ పురవీధుల్లో నిర్వహించారు .

అంతకముందు రామాల యంలో జగన్ పాలన విజయవంతంగా సాగాలని 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు జరిపారు .అక్కడ నుంచి స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు ,అనంతరం నాలుగు రోడ్డులో భారీ కేకు కట్ చేసి సంబరాలు జరిపారు .జై జగన్ నినాదాలతో విధులన్నీ మారుమోగాయి ,ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్సార్సీపీ నాయకులు వరదప రెడ్డి లలితా నాయుడు ,వాలేటి నాగరాజు, దివీ శంకర్ ,సూర్యనారాయణ ,వెంకీ నాయుడు, కాటపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



**నవ్యాంధ్రప్రదేశ్‌లో రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సుస్థిర పాలన అందించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ గ్రేటర్ విశాఖ 37వ వార్డు వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకుడు బాబు ఆధ్వర్యంలో స్థానిక కంచరపాలెం పరమేశ్వరి థియేటర్ వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.**



*జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భం 20వ వార్డు అద్యక్షులు పీతల వాసు ఆద్వర్యంలో జగదాబ సెంటర్ గల ఎంతీ స్టేట్యూ కు పాలాభిషేకశీ చేసి పూలదండ వేసి కేక్ కటింగ్ అనంతరం స్వీట్ లు పంచడం జరిగినది . ఈ యొక్క కార్యక్రమం లో కొరడా సురేష్ , బుల్లెట్ రవి , నీలాపు లక్ష్మి , పడాల విజయ్ , డొపా సూరి , కాయత మధు ధనరాజు , కోరాడ సంతోష్ , అరిసెలు రాజు , బర్ల శంకర్ కిలాని అప్పారావు బుల్ రెడ్డి , వడ్డది రాజు, సాశీడి శివ , సింగశీపల్లీ వెంకట్, మరియు ముఖ్య నాయుకులు పాల్గొన్నారు.*

# 16 ఎకరాల చెరకు తోట దగ్ధం



రోలుగుంట : రోలుగుంట మండలం కొండలపాలెం గ్రామంలో గురువారం 16 ఎకరాల చెరకు తోట ప్రమాదవశాత్తు దగ్ధమైంది. దీంతో అగ్నికి ఆహుతైపోతున్న తోటలను రక్షించేందుకు ప్రయత్నించినప్పటికీ తోటలను కాపాడలేకపోయారు. బంటు సత్తిబాబు, బంటు నాయుడు, బంటు పాపయ్య, బంటు చిరంజీవి, బంటు చిన్నయ్యలకు చెందిన 16 ఎకరాల తోటలు కాలి పోయాయి. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# డివైడర్ పైకి దూసుకు వెళ్ళిన కారు



అన్నవరం.... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ ఇబ్బంది ఎదురైంది. గురువారం ఉదయం ఎపి 31సిటి 4464 అను నెంబరు గల కారు డివైడర్ మీదుగా దూసుకు వెళ్ళిడంతో అక్కడున్న ప్రజలు భయభ్రాంతులయ్యారు.ఈ సంఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణాపాయము జరగలేదు.కారులో ప్రయాణిస్తున్న వారు అందరూ క్షేమముగా ఉన్నారు.

# వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



అచ్యుతాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గురవారం వైసిపి నాయుకులు వేడుకలు నిర్వహించారు . వైసిపి నాయుకులు జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జై జగన్ అంటు నినాదాలు చేసారు . కేకు కట్ చేసి కూల్ డ్రింక్స్ ,బిస్కట్లు పంపిణి చేసారు .అనంతరం బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పోలవరపు పారునాయుడు, గంగిరి రవి ,గనగళ్ల అప్పారావు, పేర్ల నాగరాజు ప్రజలు పాల్గొన్నారు.

# సంబరాలు జరుపుకున్న వైకాపా శ్రేణులు



గాజువాక: ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ ప్రమాణ స్వీకారం చేసిన సంధర్బంగా గాజువాక నియోజ కవర్గం వైకాపా శ్రేణులు గురువారం సంబరాలు జరుపు కున్నారు. బి.సి.రోడ్డు సమీపం లోని ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్‌ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించి, మిఠాయిలను పంపిణీ చేసి, జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్బంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ప్రజలు వైకాపాకు అఖండ మేజార్టీతో అధికారాన్ని కట్టబెట్టారని, దీనిని ముఖ్యమంత్రి వైయస్ జగన్ దుర్వినియోగం చేయకుండ పారదర్శక పాలననందించి ఏపీ ప్రజలేకాదు, దేశంలోనే మంచి ముఖ్యమంత్రిగా పేరుతెచ్చుకుంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలతోపాటు నవరత్నాలను పూర్తిగా అమలు చేసి ప్రజారంజక పాలనందిస్తారని అన్నారు. పింఛన్లు పెంచుతూ తొలిసంతకం చేయడంతో బడుగు,బీదవర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

మరింత అభివృద్ధి, సంక్షేమం కోసం వైయస్ అడుగులు వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు దొడ్డిరమణ, తుంపాల తాతారావు, పాల అప్పలరాజు, ఎస్‌కెఆశ, రజిత్, పూడి శాంతి, పుష్ప, రత్నం, ఈశ్వరావు, సువర్ణరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్‌ఆర్ సిపి విశాఖజిల్లా సేవాధళ్ ఆధ్వర్యంలో సంబరాలు



పెదగంట్యాడ: ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సంధర్బంగా గాజువాక వైకాపా పార్టీ కార్యాలయంలో విశాఖజిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా వైయస్‌ఆర్ సిపి విశాఖ జిల్లా సేవాదళ్ అధ్యక్షురాలు ఈగలపాటి యువశ్రీ మాట్లాడుతూ పదేళ్ళ కష్టానికి ఆంధ్రప్రజలు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్ట కట్టారని, ఈ రోజు నూతన ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రమాణ స్వీకారం చేయడం పట్ల మహిళాలోకం ఆనందం వ్యక్తం చేస్తుందని, మహిళలకు రక్షణకు ఇక కరువుండదని అన్నారు.

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ రాష్ట్రప్రజల మన్నలను వైయస్ జగన్ అందుకుంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మహిళానయకులు రాణి, తదితరులుపాల్గొన్నారు.

# ఉత్తర నియోజకవర్గ వైకాపా కార్యాలయంలో సంబరాలు



విశాఖపట్నం : వై యెస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాణాల శ్రీనివాస్, సేనాపతి అప్పారావు, ఆళ్ల శ్రీను, రామలక్ష్మి, సుశీల, రేయి వెంకట రమణ, సారిపల్లి గోవింద్, గుడ్ల భాస్కర్ రెడ్డి, జి వి రమణా రెడ్డి, పైడి రమణ, హరి పట్నాయక్, డి శ్రీనివాస్, కాగిత పైడి రత్నాకర్, బొడ్డేటి నాగు, బొడ్డు ఎర్రి నాయుడు, పప్పల సునీత, నియోజకవర్గ లో సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు , మహిళలు పాల్గొన్నారు

# భీమిలి ఎమ్మెల్యే అవంతిని కలిసిన పైలా



**పరవాడ: వైయస్‌అర్‌సీపీ రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు గురువారము భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనువాసురావును మర్యాదపూర్వకంగా కలిశారు.**

# పారిశ్రామిక ప్రాంతంలో
# సంబరాలు జరుపుకున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు



ములగాడ: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధించిన పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పారిశ్రామిక ప్రాంతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపు కున్నారు ఇందులో భాగంగా 49వ వార్డు

పరిధిలోగల మల్కాపురం ప్రధాన కూడలి వద్ద గురువారం వార్డు అధ్యక్షులు పిలక రామ్మోహన్ రెడ్డి సతీమణి పిలక దేవి ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ముందుగా దేవి కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు అనంతరం ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రతి కుటుంబానికి ఆయన అండగా ఉంటారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు

ఇదే తరహాలో 48వ వార్డు బర్మా కాలనీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి శరగడం పత్నీరావు ఆధ్వర్యంలో గురువారం వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఈరోజు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా వార్డ్ లో ముందుగా దుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించి అనంతరం కేకును కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలనే కోరిక ఈరోజు నెరవేరిందని ఆయన ప్రవేశపెట్టిన రత్నాలు ప్రతి ఒక్కరికి అందుతాయని మన ఆంధ్రప్రదేశ్ స్థిర స్థాయి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉంటారని ఆయన అన్నాడు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలక మహేష్ రెడ్డి బుష సుకన్య బుష అప్పలరెడ్డి ప్రసాద్ రెడ్డి రమేష్ కనకరాజు రాము రామకోటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థను ప్రక్షాళన చేస్తా

















(మొదటి పేజీ తరువాయి)

ప్రజలందరికి తెలిసి ఉండాలి. దానికి అనుగుణంగా మేనిఫెస్టో తెచ్చి మీ కళ్ల ముందు పెట్టాను. మీ ఆకాంక్షల మేనిఫెస్టోను ఒక ఖురాన్, బైబిల్, భవద్గీతగా.. నా ఊపిరిగా భావిస్తానని సీఎం హోదాలో మాటా ఇస్తున్నాను. నవరత్నాలను అమలు చేస్తాను.

**నాలుగు లక్షల ఉద్యోగాలు..**

ఆగస్టు 15 నాటికి గ్రామాల్లో వలంటీర్లుగా నాలుగు లక్షల మంది యువతకు ఉద్యోగవకాశం కల్పిస్తాం. ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వలంటీర్‌ను నియమిస్తాం. గ్రామాలలో చదువుకున్న పిల్లలు.. సేవ చేయాలన్న ఆరాటం ఉన్న వారిని రూ.5వేల వేతనంతో వలంటీరుగా నియమిస్తాం. ప్రభుత్వ పథకాల్లో అవీనితి పారదోలేందుకు వలంటీర్లను నియమిస్తాం. వారికి మెరుగైన ఉద్యోగం వచ్చే వరకూ పనిచేయవచ్చు. గ్రామ సచివాలయం ద్వారా అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి మరో లక్షా 60వేల ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రభుత్వ సేవలు ఎవరికి అందకపోయినా, లంచాలు కనిపించినా కాల్ సెంటర్ ద్వారా నేరుగా సీఎం ఆఫీసుకు ఫిర్యాదు చేయవచ్చు. సీఎం ఆఫీసు నంబరు మీ అందరికీ అందుబాటులో ఉంటుంది. పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు గ్రామ సచివాలయాలను తీసుకొస్తున్నాం. నవరత్నాల్లో ఏ పథకం కావాలన్నా నేరుగా గ్రామ సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకుంటే 72 గంటల్లో పరిష్కరిస్తాం. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ పథకాలను అందిస్తాం. నవరత్నాల్లో ప్రతి ఒక్కటి తూ.చ తప్పకుండా అమలు చేస్తాం.

**అవినీతి లేని పాలన అందిస్తా..**

ఏపీ సీఎంగా ఆరుకోట్ల ప్రజలకు హామీ ఇస్తున్నా. స్వచ్ఛమైన, అవినీతిలేని పాలన అందిస్తా. అవినీతి ఎక్కడ జరిగిందో .. ఏ ఏ కాంట్రాక్టుల్లో అవినీతి చోటుచేసుకుందో వాటిని రద్దు చేస్తాం. నిబంధనలు మార్చి ఎక్కువ మంది కాంట్రాక్టు పనుల్లో పాలుపంచుకునే అవకాశం కల్పిస్తాం. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగిపోయింది. సోలార్ పవర్, విండ్ పవర్‌ను ఇతర రాష్ట్రాల్లో గ్లోబల్ టెండర్ ద్వారా 2.65 పైసలు నుంచి మూడు రూపాయలకు కొనుగోలు చేస్తుంటే.. మన రాష్ట్రంలో విండ్ పవర్ రూ.4.84పైసలకు రాష్ట్ర ప్రభుత్వం అగ్రిమెంట్ చేసుకుని దోచుకుంటోంది. పీక్ అవర్స్‌లో రూ.6లకు కొనుగోలు చేస్తున్నారు. ఇవన్నీ మీ ముందు పెట్టి వాటిని రద్దు చేస్తాం. వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం. కాంట్రాక్టులన్నీ పారదర్శకంగా ఉండేలా చూస్తాం.

**జ్యుడిషియల్ కమిషన్ వేస్తాం..**

హైకోర్టు చీఫ్ జస్టిస్ అనుమతితో జ్యుడిషియల్ కమిషన్ వేస్తాం. కమిషన్ సూచనలకు అనుగుణంగా కాంట్రాక్టులు అప్పగిస్తాం. ఏడాది సమయం ఇస్తే అవినీతి లేకుండా అంతా ప్రక్షాళన చేస్తా. కులం, మతం, ప్రాంతం, వర్గం, పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని మాట ఇస్తున్నా అంటూ జగన్ తన ప్రసంగాన్ని ముగించారు.

భారీగా తరలివచ్చిన అభిమానులు, వైకాపా శ్రేణుల సమక్షంలో నగరంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మధ్యాహ్నం 12.23 గంటలకు జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.

స్టేడియంలోపలికి రాలేకపోయిన అభిమానులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు వీలుగా 14 ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. జగన్ సభాస్థలికి చేరుకున్న సమయంలో వైకాపా నేతలు హెలికాప్టర్ ద్వారా పూలు జల్లుతూ అభిమానాన్ని చాటుకున్నారు.

అంతకుముందు జగన్, ఆయన కుటుంబ సభ్యులు తాడేపల్లిలోని నివాసం నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో తాడేపల్లి సెంటర్, వారధి మీదుగా మున్సిపల్ స్టేడియానికి చేరుకున్నారు. మైదానంలో ఓపెన్ టాప్ వాహనంపై నుంచి అభిమానులకు జగన్ అభివాదం చేశారు. తల్లి విజయమ్మ, సతీమణి భారతి, కుమార్తెలు హర్ష, వర్ష, వైకాపా నేతలతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి వైకాపా అభిమానులు తరలివచ్చారు.





# ఆదర్శ వైద్యుడు, విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (విమ్స్) రూపకర్త సర్జన్ కమాండర్ ప్రొ ॥ డాక్టర్.కె.వి.సుబ్బారావు 30 మే, 2019 శివైక్యం చెందారు



## Surgeon Cdr. Prof. Dr. K V Subba Rao, MS(Ortho), FICS

Fr Director – Visakha Institute of Medical Sciences, Visakhapatnam
Fr Superintendent – Nizam's Institute of Medical Sciences, Hyderabad
Fr Director – BIRRD Hospital, TTD, Tirupati
Fr Superintendent & Professor – RCD, AMC/KG Hospital, Visakhapatnam
Fr President – Orthopaedic Surgeons Society of Andhra Pradesh
Fr Member - Executive Council, Indian Orthopaedic Association
Fr Member - Executive Senate,
Sri Venkateswara Institute Of Medical Sciences, TTD, Tirupati
Emeritus Professor - Dr. NTR University of Health Sciences, Andhra Pradesh



నా ప్రియాతి ప్రియమైన నాన్నగారూ, మీ వంటి మహోన్నత వ్యక్తికి బిడ్డగా జన్మించడం నాకు భగవంతుడు ఇచ్చిన వరం. ఆంధ్రమెడికల్ కళాశాల విద్యార్థిగా మీ ప్రస్థానం ప్రారంభమై, ఆదర్శవంత మైన ప్రభుత్వ వైద్యునిగా వివిధ హోదాలలో సేవలందించి ప్రజలు, అధికారులు, పాలకుల ప్రశంసలను పొందగలిగారు. భారతనౌకాదళ శిక్షణ మీ వ్యక్తిత్వానికే మరింత వన్నెచేకూర్చినది. ఎన్.సి.సి. ఆఫీసర్ హోదాలో అధికారులకు వందన కవాతు చేసే అరుదైన అదృష్టం మీకు భగవంతుడు ప్రసాదించిన వరం. విద్యార్థి దశ నుండే మీ మంచి నడవడిక ద్వారా గురువుల మన్ననలను పొందగలిగి, డాక్టర్. వ్యాఘ్రేశ్వరుడిగారి వద్ద ఆర్థోపెడిక్స్ వైద్య మెళుకువలనే గాక వైద్య వృత్తి విలువలను కూడా నేర్చుకొని ఆచరణలో పెట్టిన మంచి వస్త్రధారణ కలిగిన మీరు విద్యార్థి దశ నుండే 'నీట్' సుబ్బారావు గా పేరు సంపాదించుకొనడం విశేషం. ప్రభుత్వ వైద్యునిగా వృత్తిపట్ల మీ అంకిత భావం మీకు కె.జి. హెచ్. ఆర్.ఎమ్.ఓ. సుబ్బారావు గా చెరగని ముద్ర సంపాదించు కొనగలిగారు. మీరు సూపరింటెండెంట్‌గా సేవలనందించిన ఆర్.సి.డి. ఆసుపత్రికి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల నుండి అవార్డులు పొందడం ఆదర్శ వైద్యునిగా మీ విధి నిర్వహణలకు నిదర్శనం. తిరుపతి బర్డ్ ఆసుపత్రి, హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రులలో మీరందించిన సేవలను గుర్తించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఆయన ఆశయమైన విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్థాపిత బాధ్యతలను మీకు అప్పగించడం విమ్స్ రూపకర్తగా మీకు దక్కిన అరుదైన గౌరవం.

ఒక ప్రభుత్వ వైద్యునిగా రోగులకు మీరు వైద్య సేవలను అందించడమేకాక వారిపట్ల చూపిన కరుణ, సానుభూతి వలన రోగులు మీకు మరింత చేరువై మీ ఒ.పి. గురించి నిరీక్షించడం మీ మంచి మనసుకు నిదర్శనం. మాట ద్వారా గాని, చేతల ద్వారాగానీ ఎవరికీ హాని తలపెట్టని మీ మంచి నడవడిక ద్వారా మీ వైద్య రంగ నిపుణులు, రోగులు, అందునా విశాఖ ప్రజలలోను మీరు సంపాదించుకున్న మంచి పేరు. నాకు మీరు ప్రసాదించిన విలువైన ఆస్తి.

ఇంతకంటే నాకు ఏమికావాలి ? మన చుట్టాలు అందరూ, మీ స్నేహితులు అందరూ నేను అచ్చు మీ పోలికతోటే ఉంటానని అంటారు. ఇది మీరు నాకు ఇచ్చిన మరొక వెలకట్టలేని కానుక. కన్నా.. అని ముద్దు పేరుతో మీరు నన్ను పిలిచే పిలుపు నా చెవులలో ప్రతి ధ్వనిస్తూనే ఉంది. నేను మిన్ని 'డాడ్' అని పిలిచేవాడిని. అమ్మమ్మను కోల్పోయిన బాధతోపాటు మీ శూన్యతను నేను ఎలా భరించగలను డాడ్?

మీ ముద్దుల కొడుకు
కన్నా

Address:
Plot No.5, Door No.8-4-10, Doctors Colony,
Pedda Waltair, Visakhapatnam 530017
Phone: 9849118758, 98481DrRao
Email: mail@DrRao.net.in, prof.kvsr@gmail.com

### దుఃఖముతో..

భార్య : ప్రొఫెసర్. కె. శ్రీరంజనీ సుబ్బారావు
సోదరి : శ్రీమతి శేషు
బావగారు : ఎ.వి.ఎన్.మూర్తి
అన్నయ్య : కె.రామారావు
వదిన : శ్రీమతి లక్ష్మి
అక్క : కె.శృతి కీర్తి
వదిన గార్లు : కె. సుభద్రాదేవి, కె. సుందరి
సోదరలు : సువర్చల. సుందరి దేవి, కృష్ణవేణి, అలివేణి
సోదరుడు : సుబ్బారావు
బావలు : పి. సుబ్బారావు, పి. సుబ్బారావు
మేనకోడళ్ళు : దేవి, పాపాయి
బావలు : జి.రామారావు, జి. నరసింహం, జి. చలం డాక్టర్ దయ
మిగిలిన అందరి బంధువులతో సహా.

బంధుమిత్రుల సందర్శనార్థం వారి పవిత్ర దేహాన్ని మా స్వగృహమునందు శుక్ర., శని వారాలు ఉంచబడును.

# సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి



విశాఖ సిటీ : తూర్పు నౌకాదళ ప్రధానాధికారిగా వైస్ అడ్మిరల్ అతుల్ కుమార్ జైన్ పదవీ బాధ్యతలు గురువారం స్వీకరించారు. తూర్పు నౌకాదళ ఐఎన్ఎస్ సర్కార్ పరేడ్ మైదానంలో ప్రస్తుత ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ కరంబీర్ సింగ్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. తూర్పు నౌకాదళానికి సారథ్యం వహిస్తున్న వారిలో జైన్ 14వ వారు. 18 ప్లాటూన్‌ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఇద్దరు వైస్ అడ్మిరల్‌లు పరేడ్‌ను పరిశీలించారు. అదే విధంగా నౌకాదళ ప్రధాన అధికారి (నేవీ చీఫ్)గా రేపు దిల్లీలో కరంబీర్ సింగ్ భాద్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కరంబీర్ సింగ్ మాట్లాడుతూ.. విశాఖ తూర్పు నౌకాదళంలో బృంద పని మంచి సంతృప్తి నిచ్చిందని అన్నారు. శ్రీలంకలో దాడులు జరిగిన నేపథ్యంలో హిందూ మహాసముద్రంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కరంబీర్ సింగ్ విశాఖ తూర్పు నౌకాదళానికి సూచించారు.



# కేసీఆర్, జగన్ ఢిల్లీ పర్యటన రద్దు.. విమానానికి రాని అనుమతి

విజయవాడః తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ ఢిల్లీ పర్యటన రద్దయింది. ఢిల్లీలో విమానం ల్యాండింగ్‌కు అనుమతి దొరకని కారణంగా వీరిద్దరి పర్యటన రద్దయినట్లు తెలుస్తోంది. షెడ్యూల్‌లో లేని విమానాల ల్యాండింగ్‌కు పౌర విమానయాన శాఖ, డీజీసీఏ అనుమతులు రద్దు చేసింది. దీంతో తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ తమ ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకున్నారు. ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం.. వీరిద్దరూ గురువారం (మే 30) సాయంత్రం హస్తినలో నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాల్సి ఉంది. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో వీరిద్దరూ ఢిల్లీకి వెళ్లాల్సి ఉండగా.. పర్యటన అకస్మాత్తుగా రద్దయింది.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగన్ ప్రమాణ స్వీకారం తర్వాత సీఎం కేసీఆర్‌ను తన నివాసానికి తీసుకెళ్లారు.

అక్కడ భోజనం చేసిన తర్వాత వీరిద్దరూ కలిసి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయల్దేరాల్సి ఉంది. ఢిల్లీ పర్యటన రద్దవడంతో సీఎం కేసీఆర్ తిరుగుప్రయాణమయ్యారు.

# ఏపీ సీఎంవోలో బదిలీలు!

అమరావతి: పాలనపై పట్టుబిగించేందుకు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే వైఎస్ జగన్ చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కార్యాలయంలో కొనసాగుతున్న నలుగురు ముఖ్య అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం ఉత్తర్వులు జారీచేశారు. సీఎంవో ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న సతీశ్ చంద్ర, సీఎంవో ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ముఖ్యమంత్రి కార్యదర్శులుగా వున్న గిరిజాశంకర్, అడుసుమిల్లి రాజమౌళిని బదిలీ చేశారు. వీరందరినీ సాధారణ పరిపాలన శాఖకు రిపోర్టు చేయాలని సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం ఆదేశాలు జారీచేశారు. అలాగే, జగన్ పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత సీఎంవోలో తొలి పోస్టింగ్ ఉత్తర్వును సైతం ఇచ్చారు. టూరిజం శాఖ ఎండీగా పనిచేస్తున్న ధనుంజయ్ రెడ్డిని సీఎం అదనపు కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి.

నిధుల వ్యయం, బిల్లుల మంజూరుపై మెమో జారీచేసిన సీఎస్

ప్రభుత్వ పనుల్లో నిధులు, వ్యయం, బిల్లుల మంజూరుపై స్పష్టతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎల్వీ సుబ్రమణ్యం మెమో జారీచేశారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల్ని పట్టించుకోకుండా చేసిన పనులతో భారం పడిందని, ఇంజినీరింగ్ పనులు కూడా ఖజానాపై భారం పడేలా చేశాయని ఆయన పేర్కొన్నారు. ప్రాధాన్యతల్ని పట్టించుకోకుండా చేపట్టిన ప్రాజెక్టు పనుల్ని సమీక్షించాలని అధికారులకు సూచించారు. దిగజారుతున్న ఆర్థిక వనరులు అనాలోచిత నిర్ణయాలను ఉదహరిస్తున్నాయన్నారు. ఆర్థిక వనరులు లేనందున ప్రభుత్వ శాఖలన్నీ ఇంజినీరింగ్ పనులు నిలిపివేయాలని ఉత్తర్వులు జారీచేశారు. 2019 ఏప్రిల్ 1 కంటే ముదు మంజూరై ప్రారంభించని పనుల్ని రద్దుచేయాలని ఆదేశించారు. 25శాతం పనులు కాని ప్రాజెక్టుల విలువను నిర్ధరించి తదుపరి చెల్లింపులు చేయొద్దని సూచించారు.

# ఘనంగా ఇస్కాన్ మాతాజీ జన్మదిన వేడుకలు



విశాఖ సిటీ : జగద్గురువు శ్రీల ప్రభుపాదుల వారు స్థాపించిన అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ సాగర్ నగర్ ఇస్కాన్ ప్రాంగణంలో ఇస్కాన్ మాతాజీ జన్మదిన వేడుకలను శిష్యబృందం ఘనంగా నిర్వహించింది. ముందుగా మందిరంలో గల ప్రతిష్ఠామూర్తులకు మాతాజీ లోకకళ్యాణార్థం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తదుపరి శిష్యబృందం మాతాజీని పూలమాల, దుశ్శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈసందర్భంగా సంస్థ పిఆర్ఓ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ ఇస్కాన్ విశాఖ నగర శాఖకు ఆధ్యాత్మికంగా మాతాజి చేసిన సేవలను శ్లాఘించారు. తన ఆధ్యాత్మిక ప్రవచనాలతో మాతాజీ ఎంతోమంది భక్తులను, శిష్యులను ఆధ్యాత్మిక మార్గంవైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మాతాజీ ఇస్కాన్ అధ్యక్షులు సాంబదాస్ ఇరువురి సారథ్యంలో ఇస్కాన్ విశాఖ నగర శాఖ అన్నిరకాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్ భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రతిఒక్కరు భగవనామస్మరణతో తమ జీవితాలను పునీతం చేసుకోవాలన్నారు.

భగవద్గీతలో గల సారాంశాన్ని తెలుసుకొని జీవితాలను సార్థకత చేసుకోవాలన్నారు. శిష్యబృందం ఘనంగా తన జన్మదిన వేడుకలను నిర్వహించినందుకు మాతాజీ శిష్యులకు ఆశీర్వచనాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఇస్కాన్ జీవిత కాల సభ్యులు, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ నాన్న వారసత్వాన్ని కొనసాగించు

విజయవాడ : డీఎంకే పార్టీ అధినేత ఎమ్‌కే స్టాలిన్.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన వైఎస్ జగన్ పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నూతన ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌కు మంచి జరగాలని కోరుకున్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వారసత్వాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. మొదట తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రజలను పలకరించిన ఆయన అనంతరం తమిళం, ఇంగ్లీషులో సైతం పలకరించారు.

అంతకు కొద్దిసేపటి క్రితం తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్, స్టాలిన్‌లు నూతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com